జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు



తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435



PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 113 | మంగళవారం 16 సెప్టెంబరు - 2025 | పేజీలు : 8 | వెల 2 /-

Published from : Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.


## దేశంలోని చొరబాటుదారులను వెనక్కి పంపుతాం



పూర్ణియా:సెప్టెంబర్ 15(సందేశం టైమ్స్) : దేశంలోని చొరబాటుదారులందర్నీ తమ ప్రభుత్వం వెనక్కి పంపుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాష్ట్రీయ జనతా దళ్ , కాంగ్రెస్ పార్టీలు రెండూ బిహార్ ఐడెంటిటీని ప్రమాదంలో పడేస్తున్నాయని విమర్శించారు. ఆర్జేడీ–కాంగ్రెస్ హయాంలో బిహార్ ఇబ్బందుల పాలైందని అన్నారు. పూర్ణియాలో సోమవారం నాడు పలు ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. బిహార్ అభివృద్ధిని చూసి కాంగ్రెస్, ఆర్జేడీ ఓర్వలేకున్నాయని, అందువల్లే అనవసరమైన అంశాలను లేవనెత్తుతున్నాయని ఎద్దేవా చేశారు. అయితే బిహార్ ప్రజలు, ముఖ్యంగా మహిళలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు గట్టి సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.

మిగతా 2లో...



## ప్రైవేట్ ఇంజనీరింగ్,
# వృత్తి విద్యా సంస్థల తీరుపై ప్రభుత్వం అసంతృప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 15(సందేశం టైమ్స్) : ప్రైవేట్ ఇంజనీరింగ్, వృత్తి విద్యా సంస్థల యాజమాన్యాలు చేపట్టిన బంద్‌పై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపులపై ఇప్పటికే సానుకూల చర్యలు చేపడుతున్నప్పటికీ బంద్ పాటించడంపై రేవంత్ రెడ్డి సర్కార్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇంజనీరింగ్ కాలేజీల విద్యా ప్రమాణాలపై గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు విజిలెన్స్ కమిషన్ ఒక రిపోర్ట్‌ను సమర్పించిన సంగతి తెలిసిందే. అయితే, ప్రస్తుత ప్రభుత్వం ఆ నివేదికను మరోసారి పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా యాజమాన్యాలు సమ్మె విరమించి కాలేజీలు యథావిధిగా నడిపించాలని ప్రభుత్వం కోరుతోంది. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు ఇప్పటికే నేడు చర్చలు జరిపారు. అయితే, కాలేజీల యాజమాన్యాలతో ప్రభుత్వం మరోమారు చర్చలు జరపనున్నట్లు తెలుస్తోంది.

## రేవంత్ పాలనలో సంక్షేమం బందు, అభివృద్ధి బందు: హరీశ్ రావు



హైదరాబాద్, సెప్టెంబర్ 15(సందేశం టైమ్స్) : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పూర్తిగా ఆగిపోయాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. బిల్లులు ఇవ్వట్లేదని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ బందు చేశారని.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులు ఆపేయడంతో కాలేజీలు బందైపోయాయని హరీశ్ రావు మండిపడ్డారు. ప్రస్తుత ప్రభుత్వ తీరు వల్ల చాలా సమస్యలు మొదలయ్యాయని విమర్శిస్తూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు హరీశ్ రావు. 'బిల్లులు ఇవ్వట్లేదని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ బందు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులు ఆపేయడంతో కాలేజీలు బందు. విద్యార్థులకు నిరుద్యోగ భృతి బందు. జాబ్ క్యాలెండర్ బందు. ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లు బందు.

మిగతా 2లో...

## మేధా స్కూల్ కరస్పాండెంట్‌కు 14 రోజుల రిమాండ్.. వెలుగులోకి సంచలన విషయాలు..

హైదరాబాద్, సెప్టెంబర్ 15(సందేశం టైమ్స్) : డబ్బు సంపాదనే లక్ష్యంగా మత్తు మందును తయారు చేసి విక్రయిస్తున్న మేధ స్కూల్ కరస్పాండెంట్ జయప్రకాశ్ గౌడ్‌ను అరెస్ట్ చేసిన ఈగల్ టీమ్ కోర్టులో హాజరుపరిచింది. కోర్టు అతడికి 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో అతడిని చంచల్‌గూడా జైలుకు తరలించారు. కోర్టుకు ఈగల్ టీమ్ సమర్పించిన రిమాండ్ రిపోర్ట్‌లో అనేక సంచలన విషయాలు ఉన్నాయి.స్కూల్‌ని అడ్డం పెట్టుకొని మత్తుమందు తయారు చేసి విక్రయించానని, స్కూల్లో మత్తుమందు తయారుచేస్తే ఎవరికీ అనుమానం రాదనే ఫ్యాక్టరీ పెట్టానని జయప్రకాశ్ గౌడ్ అంగీకరించాడు గురువారెడ్డి అనే వ్యక్తి దగ్గర్నుంచి ఫార్ములాని కొనుగోలు చేశానని, ఆరు సార్లు మత్తుమందు తయారు చేయడంలో ఫెయిల్ అయ్యానని జయప్రకాశ్ గౌడ్ వెల్లడించాడు.

మిగతా 2లో...

## తెలంగాణలో సంచలనం.. బండి సంజయ్‌పై కేటీఆర్ రూ.10 కోట్ల పరువు నష్టం దావా




హైదరాబాద్, సెప్టెంబర్ 15(సందేశం టైమ్స్) : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు బిగ్ షాక్ ఇచ్చారు. బండి సంజయ్‌పై రూ. 10 కోట్ల పరువు నష్టం దావా వేశారు. సిటీ సివిల్ కోర్టులో రూ. 10 కోట్లకు దావా పిటిషన్ వేశారు కేటీఆర్. ఈ మేరకు కోర్టులో కేటీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే, డిసెంబర్ 15వ తేదీకి విచారణను వాయిదా వేసింది సిటీ సివిల్ కోర్టు.

## నిలిచిపోనున్న ఆరోగ్య శ్రీ సేవలు..




హైదరాబాద్, సెప్టెంబర్ 15(సందేశం టైమ్స్) : ఆరోగ్య శ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో.. తెలంగాణలో మరోసారి ఆ సేవలను నిలిపివేయనున్నట్లు ప్రైవేట్ నెట్ వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ సోమవారం నాడు హైదరాబాద్‌లో ప్రకటించింది. మంగళవారం.. అంటే సెప్టెంబర్ 16వ తేదీ అర్ధరాత్రి నుంచి ఈ సేవలను నిలిపివేయనున్నట్లు వెల్లడించింది. ఆరోగ్య శ్రీ సేవల ద్వారా ప్రైవేట్ ఆసుపత్రులకు రూ. 1400 కోట్లు చెల్లించాల్సి ఉందని తెలిపింది.

మిగతా 2లో...

## న్యాయపరంగానే ఎదుర్కొంటా..
# కేటీఆర్ పరువు నష్టం కేసుపై స్పందించిన కేంద్ర మంత్రి

హైదరాబాద్, సెప్టెంబర్ 15(సందేశం టైమ్స్) : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ వేసిన పరువు నష్టం దావా కేసుపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. పరువు నష్టం దావా వేసి తనను బెదిరించేందుకు కేటీఆర్ ప్రయత్నిస్తున్నారని, తాను న్యాయపరంగానే ఎదుర్కొంటానని బండి సంజయ్ తెలిపారు. కేటీఆర్ లాగా దావాలు వేయాలంటే తాను అనేక కేసులు వేయవచ్చుని.. కానీ, తాను ఎవరినీ బెదిరించేందుకు దావాలు వేయనని కేంద్రమంత్రి చెప్పుకొచ్చారు.ఎమ్మెల్యేల ఫోన్లు, తన కుటుంబసభ్యుల ఫోన్లను కేటీఆర్ ట్యాప్ చేయించారని గతంలో బండి సంజయ్ ఆరోపించారు. బండి సంజయ్ ఆరోపణలపై ఈ ఏడాది ఆగస్టులో కేటీఆర్ లీగల్ నోటీసులు పంపారు. బండి సంజయ్ నుంచి నోటీసులకు రిప్లై రాకపోవడంతో తాజాగా సిటీ సివిల్ కోర్టులో కేటీఆర్ రూ. 10 కోట్లకు పరువు నష్టం దావా వేశారు. బండి సంజయ్ బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని



డిమాండ్ చేశారు ఈ పరువు నష్టం దావాపై బండి సంజయ్ బదులిచ్చారు . పరువు నష్టం దావా వేసినంత మాత్రాన తాను భయపడనని, న్యాయపరంగానే ఎదుర్కొంటానని మంత్రి బండి సంజయ్ తేల్చి చెప్పారు. దమ్ముంటే కుటుంబసభ్యులతో సహా దేవుడు సన్నిధికి రమ్మని సవాల్ విసిరానని.. కేటీఆర్ ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. అమెరికాలో కేటీఆర్ ఎవరితో ఉన్నారో తనకు తెలుసని, అయితే తాను వ్యక్తిగత ఆరోపణలు చేయనని బండి సంజయ్ అన్నారు.

## జూబ్లీహిల్స్ బరిలో కవిత పార్టీ – అభ్యర్థి ఖరారు..!?




## యూరియా కొరతకు కేంద్రమే కారణం: మంత్రి పొన్నం



హైదరాబాద్, సెప్టెంబర్ 15(సందేశం టైమ్స్) : రాష్ట్రంలో యూరియా కొరతతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నెలలు గడుస్తున్నా సరిపడా యూరియా రాక నానా ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా ఈ అంశంపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. యూరియా కొరతకు కేంద్రమే కారణమని దుయ్యబట్టారు. యూరియాకు కృత్రిమ కొరతను సృష్టిస్తుందని విమర్శించారు. ఎరువులు సరిపడా ఉత్పత్తి జరగడం లేదన్నారు. రాష్ట్రానికి తగినంత యూరియా ఇవ్వాలని తాము కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు.

# దేశంలోని చొరబాటుదారులను వెనక్కి పంపుతాం

ఈ రోజు సీమాంచల్, ఈస్ట్రన్ ఇండియాలో డొమొగ్రాఫిక్ సంక్షోభం తలెత్తింది. బిహార్, బెంగాల్, అస్సాం, చాలా రాష్ట్రాలు తమ ఆడకూతుళ్లు, సోదరీమణుల భద్రతపై ఆందోళనగా ఉన్నాయి. అందుకోసమే ఎర్రకోట నుంచి నేను డెమోగ్రఫీ మిషన్‌ను ప్రకటించాను. కానీ ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్, ఆర్జేడీలు చొరబాటుదారులకు కొమ్ముకాస్తూ నిస్సిగ్గుగా నినాదాలు చేస్తున్నాయి. బయట దేశాల నుంచి వచ్చిన చొరబాటుదారులను కాపాడేందుకు యాత్రలు తీస్తున్నాయి' అని మోదీ విరుచుకుపడ్డారు. సొంత కుటుంబాల గురించి మాత్రమే ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఆలోచిస్తారని, తాము మాత్రం 'సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్'నే విశ్వసిస్తామని మోదీ చెప్పారు. జీఎస్టీ సంస్కరణలపై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రస్తావిస్తూ, దేశవ్యాప్తంగా గణనీయంగా తగ్గిన జీఎస్టీ సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వస్తుందన్నారు. ప్రజల పొదుపు పట్ల తనకున్న చిత్తశుద్ధి కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. జీఎస్టీ తగ్గింపుల కారణంగా వంటింటి ఖర్చులు చాలా వరకూ తగ్గుతాయని వివరించారు. టూత్‌పేస్ట్ నుంచి సబ్బులు, షాంపూలు, నెయ్యి, ఇతర ఆహార పదార్థాల ధరలు తగ్గుతాయని చెప్పారు. పేద ప్రజల సంక్షేమానికి తమ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

# మేధా స్కూల్ కరస్పాండెంట్‌కు 14 రోజుల రిమాండ్.. వెలుగులోకి సంచలన విషయాలు..

ఏడోసారి సక్సెస్ అయిన తర్వాత కల్లులో మత్తు మందును కలిపి ఇచ్చానని, ఆ డ్రగ్‌తో కిక్కు రావడంతో వినియోగారులు హ్యాపీగా ఫీలయ్యారని చెప్పాడు. %రోజుకు కిలో చొప్పున మత్తు మందుని తయారు చేశానని, తయారు చేసిన మొత్తం డ్రగ్‌ను స్కూటీ పైన తీసుకువెళ్లి సప్లై చేశానని జయప్రకాశ్ అంగీకరించాడు. పగటిపూట స్కూల్ తరగతులు నడిపించి రాత్రి మత్తు మందు తయారు చేశానని, మత్తుమందు తయారు చేసే ఫ్లోర్‌లో పిల్లలకు ట్యూషన్లు మాత్రమే చెప్పానని తెలిపాడు. తాను తయారు చేసిన డ్రగ్‌ను మహబూబ్ నగర్‌తో పాటు హైదరాబాదులోని పలు కల్లు కాంపౌండ్లకి సప్లై చేశానని అంగీకరించాడు.

# రేవంత్ పాలనలో సంక్షేమం బంద్, అభివృద్ధి బంద్: హరీశ్ రావు

నిధుల లేక గ్రామాల్లో పారిశుద్ధ్యం బందు. డీజిల్ పోయించేందుకు కూడా డబ్బులు లేక చెత్త ఎత్తే ట్రాక్టర్లు బందు. రైతులకు రుణ మాఫీ బందు. పంట బోనస్ బందు. వ్యవసాయ కూలీలకు ఆత్మీయ భరోసా బందు. పంట పండిద్దామంటే చివరకు అన్నదాతకు యూరియా బందు. 22 నెలల కాంగ్రెస్ పాలనలో సంక్షేమం బందు, అభివృద్ధి బందు. ఎక్కడ చూసినా బందు, బందు, బందు' అని హరీశ్ రావు ట్వీట్ చేశారు.

# నిలిచిపోనున్న ఆరోగ్య శ్రీ సేవలు..

ఈ బకాయిలు చెల్లించడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తోందని విమర్శించింది. దీనిపై ప్రభుత్వం నుంచి ఇప్పటివరకూ ఎటువంటి సానుకూల ప్రకటన రాలేదని పేర్కొంది. ఈ నేపథ్యంలో సమ్మె నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. నిధులు లేమి కారణంగా.. హాస్పిటల్స్ నడిపించే పరిస్థితి లేదని ప్రైవేట్ హాస్పిటల్స్ అసోసియేషన్ ఒక ప్రకటనలో పేర్కొంది.బిల్లులు పొందాల్సిన జాబితాలో దాదాపు 400 హాస్పిటల్స్ ఉన్నట్లు సమాచారం. గత ఏడాదిగా హాస్పిటల్స్‌కు ప్రభుత్వం నగదు చెల్లించడం లేదని యాజమాన్యాలు వాపోతున్నాయి. అయితే ఈ అంశంపై ఆగస్టు 31వ తేదీనే ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశామని హాస్పిటల్స్ యాజమాన్యం తెలిపింది. ఆ రోజు అర్ధరాత్రి నుంచే సేవలు బంద్ చేస్తామని ప్రభుత్వాన్ని స్పష్టం చేశామని.. దీంతో ఆరోగ్య శాఖ మంత్రి రంగంలోకి దిగి ఆర్థిక శాఖ మంత్రితో మాట్లాడి నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారని తెలిపింది. అయినా ఇప్పటివరకూ నిధులు రాకపోవడంతో సమ్మెకు దిగబోతున్నట్లు వెల్లడించింది. కానీ రెండు వారాలు గడిచినా.. ఆ నిధులు ఇప్పటి వరకు విడుదల చేయలేదని యాజమాన్యం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో సేవలను నిలిపివేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ ఏడాది జనవరిలో సైతం ఇదే విధంగా ఆరోగ్య శ్రీ సేవలను సదరు అసోసియేషన్ నిలిపివేసిన విషయం విదితమే.

# జూబ్లీహిల్స్ బరిలో కవిత పార్టీ – అభ్యర్థి ఖరారు..!?

జూబ్లీహిల్స్ కేంద్రంగా రాజకీయంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ తమ అభ్యర్థులను ఖరారు చేసాయి. అధికారికంగా ప్రకటన మాత్రమే మిగిలి ఉంది. కాగా, అనూహ్యంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. బరిలో తెలంగాణ జాగృతి పార్టీ నుంచి ఓ అభ్యర్థిని బరిలోకి దింపాలని కవిత యోచిస్తున్నట్లు సమాచారం. అభ్యర్థి పైనా ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో, ఇప్పుడు ఈ వ్యవహారం రాజకీయంగా సంచలనంగా మారుతోంది. తెలంగాణలో జూబ్లీహిల్స్ పోరు ఇప్పుడు ప్రధాన పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. ఇక్కడ గెలుపు కోసం సీఎం రేవంత్.. మాజీ మంత్రి కేటీఆర్ తమ పార్టీలను సమాయత్తం చేస్తున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి పైన సీఎం రేవంత్ ఒక అంచనాకు వచ్చారు. బీఆర్ఎస్ నుంచి మాగంటి గోపీనాథ్ సతీమణి పోటీ చేయటం దాదాపు ఖాయమైంది. కాంగ్రెస్ లో ఈ బై పోల్ కోసం వేగంగా పరిణామాలు మారుతున్నాయి. పోటీ దారుల సంఖ్య పెరుగుతోంది. ఇక.. బీజేపీ తమ అభ్యర్థి ఖరారు కోసం ఇద్దరి పేర్లను పరిశీలన చేస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చే వారం అధికారికంగా తమ అభ్యర్థిని బీజేపీ నేతలు ప్రకటించనున్నారు. ఇదే సమయంలో అనూహ్యంగా బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ అయిన కవిత.. ఎన్నికలకు సంబంధించిన కార్యాచరణను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఉప ఎన్నికల్లో పోటీ పైన సీరియస్ గా ఆలోచన జరుగుతోంది.

# తెలంగాణలో సంచలనం.. బండి సంజయ్‌పై కేటీఆర్ రూ.10 కోట్ల పరువు నష్టం దావా

కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్ పై బండి సంజయ్ వ్యాఖ్యలు చేయడంతోనే ఈ పరువునష్టం దావా వేశారు.

ఎమ్మెల్యేల ఫోన్లు, తన కుటుంబసభ్యుల ఫోన్లను కేటీఆర్ ట్యాప్ చేయించారని గతంలో బండి సంజయ్ ఆరోపించారు. బండి సంజయ్ ఆరోపణలపై ఆగస్టులో కేటీఆర్ లీగల్ నోటీసులు పంపారు. బండి సంజయ్ నుంచి నోటీసులకు రిప్లై రాకపోవడంతో తాజాగా పరువు నష్టం దావా వేశారు.

కేటీఆర్ ఫిర్యాదులోని ముఖ్యాంశాలు:

'2025 ఆగస్టు 8న బండి సంజయ్ తప్పుడు, అసభ్యకరమైన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఎస్ఐబీ(స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్) దుర్వినియోగం, ఫోన్ ట్యాపింగ్, ఆర్థిక అవకతవకలకు నన్ను ముడిపెట్టారు. సంజయ్ వ్యాఖ్యలను పలు టీవీ ఛానెళ్లు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, ఎక్స్ (ట్విటర్), యూట్యూబ్, గూగుల్, మెటా (ఫేస్‌బుక్/ఇన్‌స్టాగ్రామ్) వంటి సోషల్ మీడియాల్లో విస్తృతంగా ప్రసారం అయ్యాయి. ఈ వ్యాఖ్యలు కేవలం పరువుకు భంగం కలిగించడమే కాకుండా.. నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీయడానికి ఉద్దేశించినవిగా ఉన్నాయి' అని కేటీఆర్ పేర్కొన్నారు.

# కోదాడలో అక్రమ ఇసుక రవాణా పట్టివేత 2 ట్రాక్టర్లు స్వాధీనం

సూర్యాపేట జిల్లా కోదాడ రూరల్ పోలీసు పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇద్దరు ట్రాక్టర్ డ్రైవర్లను పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల సమాచారం ప్రకారం, ఈ రోజు ఉదయం మున్నేరు వాగు వద్ద ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను ట్రాక్టర్లలో లోడ్ చేసుకొని కోదాడకు తరలిస్తున్న వేళ వారిని అదుపులోకి తీసుకున్నారు.

పట్టుబడిన ట్రాక్టర్లు:-39--9802 (ట్రాలీ నంబర్ లేదు)

-39--5110 (ట్రాలీ నంబర్ లేదు)

డ్రైవర్లు: చిక్కురుపాటి రవి (55), అన్నారం గ్రామం, జగయ్యపేట మండలం, ఎన్టీఆర్ జిల్లా. శిరంసెట్టి సాయి (37), కూచిపూడి గ్రామం, కోదాడ మండలం. ఈ ఘటనపై కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, ట్రాక్టర్ డ్రైవర్లు మరియు యజమానులపై చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ ఎం. గోపాల్ రెడ్డి తెలిపారు

# అయ్యో పాపం.. హిజ్రాలు ఎంత పని చేశారంటే..




విజయవాడ: సెప్టెంబర్ 15 (సందేశం టైమ్స్): దేశవ్యాప్తంగా కొంతమంది హిజ్రాల ఆగడాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. అతి జుగుప్సాకరంగా ప్రవర్తిస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. శుభ, అశుభ కార్యం ఏదైనా సరే దందా మొదలుపెడతారు. గృహప్రవేశాలు, పెళ్లిళ్లు, పుట్టిన రోజు వేడుకలు ఇలా కార్యక్రమం ఏదైనా సరే ఇళ్ల వద్దకు ఇట్టే వాలిపోతుంటారు. డిమాండ్ చేసి మరీ వేలకు వేలు దోచేస్తుంటారు. ఇక రైళ్లు, బస్టాండ్లు, సిగ్నల్స్ వంటి ప్రాంతాల వద్ద చెప్పాల్సిన పనే లేదు. వారు డిమాండ్ చేసినంత ఇవ్వాల్సిందే. డబ్బులు ఇవ్వమని చెబితే.. అత్యంత దారుణంగా తిట్ల పురాణం అందుకుంటారు. ఒంటిపై బట్టలు సైతం తీసేసి అతి దారుణంగా ఇబ్బందులకు గురి చేస్తుంటారు. వాళ్లలో వాళ్లే గ్రూపులుగా ఏర్పడి ఏరియాల వారీగా దందాలకు పాల్పడుతుంటారు. అయితే హిజ్రాల తీరుతో తాజాగా ఓ యువతి ప్రాణాలు కోల్పోయింది. విజయవాడ మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలో యువతి ఆత్మహత్య తీవ్ర కలకలం రేపుతోంది. గిరిపురానికి చెందిన కుమారి అనే యువతిపై ఈనెల 11న కొందరు హిజ్రాలు దాడి చేశారు. అత్యంత దారుణంగా అందరూ చూస్తుండగానే విచక్షణారహితంగా కొట్టారు. ఆ అవమానం తట్టుకోలేక అదే రోజు ఆమె పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకుంది. గమనించిన కుటుంబసభ్యులు, స్థానికులు హుటాహుటిన స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్సపొందతున్న సదరు యువతి చికిత్సపొందుతూ ప్రాణాలు విడిచింది. హిజ్రాల దాడికి ప్రేమ వ్యవహారం కారణంగా తెలుస్తోంది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హిజ్రాలు ఎవరూ, ఎందుకు దాడి చేయాల్సి వచ్చిందనే పూర్తి విషయాలను ఆరా తీస్తున్నారు. అయితే.. హిజ్రాల ఆగడాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని విజయవాడ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాంగులుగా ఏర్పడి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహిస్తున్నారు. ఏ శుభకార్యం చేసుకున్నా వచ్చి రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకూ డిమాండ్ చేస్తున్నారని.. ఇప్పుడు ప్రాణాలు సైతం తీసేందుకు వెనకాడడం లేదని మండిపడుతున్నారు. ఇలాంటి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# రీయింబర్స్‌మెంట్ రాకుండానే 3 లక్షల మంది చదువు పూర్తి!



హైదరాబాద్ సెప్టెంబర్ 15 (సందేశం టైమ్స్)::నాలుగేళ్ల క్రితం ఆదిలాబాద్‌కు చెందిన పేద గిరిజన విద్యార్థి రాజ్‌కుమార్ ఎంసెట్‌లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయిలో 3500 లోపు ర్యాంకు సాధించాడు. హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలో కన్వీనర్ కోటాలో సీఎసలో సీటు వచ్చింది. ఫీజు అంతా ప్రభుత్వమే చెల్లిస్తుందని తల్లిదండ్రులు భావించగా.. నాలుగేళ్లలో రూ. 3.60 లక్షలు చెల్లించాల్సి వచ్చింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఉంది కదా? అని ప్రశ్నిస్తే.. ప్రభుత్వం చెల్లించాక మీది మీకు ఇచ్చేస్తాం.. ముందైతే చెల్లించాల్సిందే అని కాలేజీ యాజమాన్యం తెగేసి చెప్పింది. ఇది అతనొక్కడి సమస్యే కాదు.. రాష్ట్రంలోని మూడు లక్షల మంది విద్యార్థులదీ ఇదే పరిస్థితి. నాలుగేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నిధులు విడుదల కాకపోవడంతో ఇంజినీరింగ్, బీఫార్మసీ, నర్సింగ్ కోర్సులకు చెందిన ఒక బ్యాచ్ ముగిసింది. మూడేళ్ల వ్యవధిగల ఎల్ఎల్‌బీ, రెండేళ్ల వ్యవధి గల ఎంబీఏ, ఎంసీఏ, ఎల్ఎల్ఎం లాంటి కోర్సులనూ విద్యార్థులు పూర్తి చేసుకున్నారు. ఇలా ఫీజు రీయింబర్స్‌మెంట్ రాకుండానే యూపీ, పీజీ చదువులు పూర్తిచేసుకున్న విద్యార్థుల సంఖ్య రాష్ట్రవ్యాప్తంగా 3లక్షల పైగా ఉంటుంది. ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో కాలేజీల యాజమాన్యాలు బాహాటంగానే విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసుకుంటున్నాయి. అటు.. పాలకులు, ఇటు.. యాజమాన్యాల మధ్య విద్యార్థులే ఎక్కువగా నష్టపోతున్నారు.

# గాలి కుంటుతో ప్రమాదం




జియ్యమ్మవలస, సెప్టెంబర్ 15 (సందేశం టైమ్స్):పశువులకు సోకే ప్రధాన వ్యాధుల్లో గాలికుంటు ఒకటి. సకాలంలో వ్యాధి లక్షణాలు గుర్తించి నివారణ చర్యలు చేపట్టకపోతే పశువులు, వాటి పాలు తాగిన దూడలు మృత్యువాతపడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో గాలికుంటు నివారణ టీకాల పంపిణీ కార్యక్రమానికి పశు సంవర్థక శాఖ సిద్ధమైంది. ఈ నెల 15(సోమవారం) నుంచి అక్టోబరు 15 వరకు నెల రోజుల పాటు ఈ వ్యాధి నివారణ టీకాలను పశువులకు వేయనున్నారు. 4 నెలలు దాటిన ప్రతి పశువుకూ ముందు జాగ్రత్త చర్యగా ఈ టీకా వేయించాలని అధికారులు రైతులకు సూచిస్తున్నారు. 2019 పశు గణన లెక్కల ప్రకారం జిల్లాలో మొత్తం పశు పక్ష్యాదులు 14.67 లక్షలు ఉన్నాయి. ఇందులో ఆవులు 2.29 లక్షలు, గేదెలు 49 వేలు ఉన్నాయి.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలి

## పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

## సిఐటీయు ఆందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 15సెప్టెంబర్ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి రెండు నెలల పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు ఆందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ అన్నారు ఈ సందర్భంగా జోగిపేటలో ఎంపీ ఓ సత్యనారాయణ గారికి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడు నెలలుగా జీతాలు లేక కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పండుగల పూట కూడా గ్రామపంచాయతీ కార్మికులు వస్తువులు ఉండే పరిస్థితి ఏర్పడిందని తక్షణమే పెండింగ్ బకాయిలు ఇవ్వాలని అన్నారు గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చే సబ్బులు సరుపు, బెల్లం, కొబ్బరి నూనె ఇతర సేఫ్టీ కి సంబంధించిన ఇవ్వకుండా అధికారులు నిర్లక్ష్యంగా ఇస్తున్నారని తక్షణమే ప్రతినెలా ఇవ్వాలని గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా అకౌంట్ లోకి జీతలు చెల్లించాలని అన్నారు రెండు రోజుల్లో చెల్లించకపోతే పని బంద్ చేసి సమ్మె చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు దుర్గేష్ మల్లేశం బషీర్ యాదుల యాదగిరి తదితరులుపాల్గొన్నారు

# సదాశివపేట బసవ సేవ సాదన్ ఫంక్షన్ హాల్లో

## బిజెపి కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జిఎస్టి ధరలపై అవగాహన సదస్సు





సందేశం టైమ్స్: సంగారెడ్డి జిల్లా15సెప్టెంబర్ సదాశివపేట పట్టణంలో బసవసేవ సాధన ఫంక్షన్ హాల్లో జీఎస్టీ అవగాహన సదస్సును నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో పట్టణ వ్యాపారులు ప్రజలు పెద్దలు ఎత్తున హాజరుకావాలని బిజెపి పార్లమెంట్ కన్వర్ కోవుర్ సంగమేశ్వర్ శనివారం ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు నిర్వహిస్తున్న జీఎస్టీ అవగాహన కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు, తోట చంద్రశేఖర్ పటేల్, వేణు వేణుమాధవ్, శ్రీశైలం, కొండాపూర్ జగను, బిజెపి జిల్లా తదితరులు నాయకులు హాజరవుతున్నారని ఈ కార్యక్రమంలో పట్టణ వ్యాపారస్తులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంచేశారు.

# తారా ప్రభుత్వ కళాశాలలో అంతర్జాతీయ

## ప్రజాస్వామ్య దినోత్సవం




సందేశం టైమ్స్ : సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 15సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో రాజనీతి శాస్త్ర విభాగము, ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు సామాజిక శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగిందని ,అదేవిధంగా సత్యసాయి సేవా సమితి సహకారముతో జిల్లా స్థాయి వ్యాసరచన పోటీని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు.ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలన్నీ ఎక్కువగా ప్రజాస్వామిక దేశాలని, ప్రజాస్వామిక దేశాలలో ప్రజలు స్వేచ్ఛ స్వాతంత్రాలతో, సోదర భావాలతో జీవిస్తున్నారని, అమెరికా విప్లవానికి మరియు ఫ్రెంచ్ విప్లవాలకు కారణము స్వేచ్ఛ, స్వాతంత్రాలేనని వీటిని నేడు ప్రజాస్వామ్య దేశాలలోని ప్రజలు అనుభవిస్తున్నారని తెలిపినారు. ఈ అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవ సందర్భంగా సామాజిక శాస్త్ర విభాగాలు నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది. అనంతరము శ్రీ సత్య సాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు సామాజిక శాస్త్ర విభాగాల సహకారముతో " వర్తమానంలో మన నడవడి మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది" అనే అంశముపై జిల్లాస్థాయి వ్యాసరచన పోటీని నిర్వహించడం జరిగిందని, ఈ జిల్లా స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో పాల్గొంటారని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సుమతి దేవి, డాక్టర్ జోష్న, అధ్యాపకులు డాక్టర్ మల్లిక, డాక్టర్ వాణి, డాక్టర్ అనురాధ, దేవేందర్, అరుణ్ కుమార్ తదితరులుపాల్గొన్నారు.



# పేదలకు యాత్ర దానం చేయండి

## - డిపో మేనేజర్ మల్లేష్



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 15సెప్టెంబర్ సంగారెడ్డి జిల్లా_నారాయణఖేడ్:తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో పుణ్య కార్యంగా పేదలకు, దివ్యాంగులకు, విద్యార్థులకు "యాత్ర దానం" కార్యక్రమం చేపట్టింది. ఈ నేపథ్యంలో నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేశయ్య పాత్రికేయ మిత్రుల ద్వారా ఈ కార్యక్రమానికి విస్తృతంగా మద్దతు కోరారు. పుట్టినరోజులు, పెళ్లిరోజుల వంటి వ్యక్తిగత సందర్భాలలో ఖర్చు చేయకుండా, ఆ డబ్బుతో పేదలకు యాత్ర దానం చేయమని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇదొక గొప్ప పుణ్య కార్యమని, పెద్దలు కూడా దీన్ని ఎంతో మేలు చేసే చర్యగా పేర్కొంటారని చెప్పారు ."ఎన్నారైలు, కార్పొరేట్ సంస్థలు, ఎన్జీవోలు, లయన్స్ క్లబ్‌లు, ఆర్యవైశ్య సంఘాలు వంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి," అని ఆయన కోరారు. తక్కువ ధరలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉందని, ఎక్కడినుంచైనా ఎక్కడికైనా యాత్రలు కోసం బస్సులు సమకూర్చేందుకు సంస్థ సిద్ధంగా ఉందని మల్లేశయ్య వెల్లడించారు.ఇంకా వివరాల కోసం:డిపో మేనేజర్, నారాయణఖేడ్ – 9959223170మార్కెటింగ్ సెల్ ఇంచార్జి పాండు–9441071134

# సబ్ కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేసిన

## మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి





సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 15సెప్టెంబర్ సంగారెడ్డి జిల్లానారాయణఖేడ్ నియోజకవర్గంలోని నాగల్ గిద్ద, మనూర్ మండలాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా సింగూర్ బ్యాక్ వాటర్ ద్వారా నీట మునిగిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలన్న కోరుతో, గౌరవ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి సబ్ కలెక్టర్ ఉమా హారతి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ, "ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఈ రెండు మండలాల్లో వరి, పత్తి, పెసరు, మినుము, సోయాబీన్ తదితర పంటలు నీట మునిగి రైతులు తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే పంట నష్టాన్ని అంచనా వేసి, ఆయా రైతులకు నష్టపరిహారం చెల్లించాలని" కోరారు. ఈ వినతిపత్రం అందజేత కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి తో పాటు,నాగల్ గిద్ద మండల పార్టీ అధ్యక్షులు పండరి, మాజీ ఎంపీటీసీ నందు పటేల్, అశోక్ పాటిల్, శంకర్ పటేల్, సోపాన్ పటేల్, వెంకట్ రాజ్యు, ఉల్లెప్ప మేత్రి, బాలాజీ, నాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన

## పెద్దారెడ్డిపేట్ విద్యార్థి అఖిల్





సందేశం టైమ్స్ పుల్కల్ మండల్ ప్రతినిధి సంగారెడ్డి జిల్లాపుల్కల్ మండలంలో నిర్వహించిన కబడ్డీ పోటీలలో పెద్దారెడ్డిపేట్ ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థి పర్వే అఖిల్ అద్భుతంగా ప్రదర్శన ఇస్తూ అందరి ప్రశంసలు అందుకున్నాడు. మండల స్థాయిలో అఖిల్ కనబరిచిన ఆటతీరును చూసిన జడ్జీలు అతడిని జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ"చదువుతో పాటు క్రీడలలో కూడా విద్యార్థులు అవ్వడం ఆనందదాయకం. మా పాఠశాల నుండి జిల్లా స్థాయి పోటీలో పాల్గొనడం గర్వకారణం" అని తెలిపారు. అఖిల్ తల్లిదండ్రులు మాట్లాడుతూ,"మన కుమారుడు జిల్లా స్థాయిలో పోటీలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది. రాష్ట్ర స్థాయిలో కూడా ఆడాలని ఆశిస్తున్నాం" అన్నారు.జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు జహీరాబాద్ లో జరుగనున్నాయని అఖిల్ తెలిపాడు. గ్రామస్తులు, ఉపాధ్యాయులు, స్నేహితులు అందరూ అతనికి శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నారు.

# పోస్టాఫీసులో పెచ్చులూడిన శ్లాబు



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 15 (సందేశం టైమ్స్): ఇచ్ఛాపురంలోని పోస్టాఫీసు శిథిలావస్థకు చేరుకుంది. ఉదయం 10గంటల సమయంలో పోస్టాఫీసు కార్యాలయం శ్లాబు పెచ్చులూడి పడ్డాయి. ఆ సమయంలో అక్కడ కుర్చీలో కూర్చొన్న వీకే పేటకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు బాబూరావుపై ఆ పెచ్చులు పడడంతో స్వల్పంగా గాయపడ్డారు. పెచ్చులూడిన శబ్దం విని అధికారులు, సిబ్బంది, ఖాతాదారులు భయంతో బయటకు పరుగులు తీశారు. ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. బాబూరావును ఆస్పత్రికి తరలించారు. కాగా నిత్యం ఇక్కడ ఇదే పరిస్థితి ఎదురవుతోందని కార్యాలయం సిబ్బంది ఆవేదన చెందుతున్నారు. శిథిలావస్థకు చేరుకోవడంతో బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నామని వాపోతున్నారు. ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి నెలకొందని పేర్కొంటున్నారు.

# ఆందోళన చేస్తూ కుప్పకూలిపోయిన రైతు

%పెందుర్తి (విశాఖ జిల్లా) సెప్టెంబర్ 15 (సందేశం టైమ్స్): భూమి కోల్పోయాం నష్టపరిహారం చెల్లించాలని ఆందోళన చేస్తూ రైతు కుప్పకూలిపోయిన ఘటన పెందుర్తి మండలం పల్లిపాలెం గ్రామంలో జరిగింది. పెందుర్తి నుండి గోపాలపట్నం నార్త్ సింహాచలం వరకు నిర్మించే రైల్వే బ్రిడ్జి పనుల్లో పొల్లుపాలెం గ్రామంలో సుమారుగా 70 మంది రైతులు 10 ఎకరాలు భూమిని రైల్వే కి ఇచ్చారు. అయితే గత ఆరు నెలల నుండి కూడా నష్టపరిహారం ఇస్తానని చెప్పి ప్రభుత్వం ఇంతవరకు ఇవ్వలేదు. గతంలోనే గ్రామ సభకు నిర్వహించారు ఆర్డిఓ. అయితే ఈరోజు గ్రామంలో రైతులందరూ కలిసి గ్రామంలో నిరసన తెలియజేస్తుండగా రాపర్తి చంద్రరావు అనే రైతు ఆందోళనలో కుప్పకూలిపోయి మరణించాడు. ఇతను సుమారుగా 10 సెంట్లు భూమిని కోల్పోయాడు. ఇదే గ్రామంలో అద్దె ఇంట్లోనే నివసిస్తున్నాడు ఇతనికి ఇద్దరు ఆడపిల్లలు. ఇంకొక ఆడపిల్లకి వివాహం కావలసి ఉంది. తక్షణమే ప్రభుత్వం న్యాయం చేయాలని, స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.

# గుంటూరు జలమయం



గుంటూరు, సెప్టెంబర్ 15 (సందేశం టైమ్స్): వరుసగా రెండో రోజూ గుంటూరులో భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం 3.30 నుంచి సుమారు గంటన్నరపాటు కుండపోతగా వాన కురవడంతో నగరమంతా నీట మునిగింది. కురిసిన భారీ వర్షానికే చాలా ప్రాంతాల్లో నీరు నిలిచిపోయింది. ఆదివారం కూడా కుండపోతగా వర్షం కురవడంతో జనజీవనంపై మరింత ప్రభావం పడింది. ప్రధాన రహదారులతో పాటు కాలనీలు నీట మునిగాయి. సెల్లార్లు, కమర్షియల్ కాంప్లెక్స్‌ల్లోకి డ్రెయిన్లలోని నీరు ఉధృతంగా ప్రవహించడంతో కార్లు, ద్విచక్ర వాహనాలు నీట మునిగాయి. బ్రాడీపేట, లక్ష్మీపురం ప్రాంతాల్లో చెట్లు కూలి కార్లపై పడ్డాయి. కంకరగుంట, మూడొంతెనల ఆర్‌యూబీల కింద భారీగా నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. గుంటూరు రైల్వేస్టేషన్‌లోకి కూడా వరద నీరు చేరడంతో కొన్ని రైళ్లను ఆలస్యంగా నడిపారు. కలెక్టరేట్, ప్రభుత్వ కార్యాలయాలు, మెడికల్ కాలేజ్, జీజీహెచ్, కలెక్టర్ నివాసంలోకి కూడా వరదనీరు ప్రవహించింది. వర్షం ఆగిన తర్వాత ఒక్కసారిగా వాహన చోదకులు రోడ్లపైకి రావడంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ స్తంభించిపోయింది.

# మూడు తులాల బంగారం చోరీ




కొత్తవలస, సెప్టెంబర్ 15 (సందేశం టైమ్స్): దేశపాత్రునిపాలెం పంచాయతీ శివారు శీరం శెట్టివానిపాలెం గ్రామంలోని ఒక ఇంటిలోకి అర్ధరాత్రి దుండగులు చొరబడి సుమారు మూడు తులాల బంగారు ఆభరణాలు, రూ. 24వేల నగదు దోచుకున్నారు. కంటకాపల్లి పంచాయతీలోని శారదా కర్మాగారంలో పనిచేస్తున్న మీసాల రవి ప్రకాష్ అనే వ్యక్తి దేశపాత్రునిపాలెం వద్ద డెక్కన్ ఫెర్రోఅల్లాయిస్ కర్మాగారం సమీపంలోనున్న శీరంశెట్టివానిపాలెం గ్రామానికి కొద్ది దూరంలో ఓ ఇంట్లో నివాసం ఉంటున్నారు. అర్ధరాత్రి దాటిన తర్వా త ఈ ఇంటికి ఒక వ్యక్తి ముందుగా వెళ్లి తలుపుకొట్టాడు. దీంతో రవిప్రకాష్ మామయ్య రాము తలుపు తీసి చూడగా.. ఆ వ్యక్తి బెదిరించి లోపలికి చొరబడ్డాడు. ఆ వెంటనే మరో ఐదుగురు వ్యక్తులు ఇంట్లోకి వెళ్లి రవిప్రకాష్ భార్య సత్యవతిని, మిగిలిన కుటుంబ సభ్యులను బెదిరించారు. మూడు తులాల బంగారు ఆభరణాలతో పాటు రూ. 24వేల నగదును దోచుకున్నారు. అందిన సమచారం మేరకు ఎస్.కోట రూరల్ సీఐ అప్పలనాయుడు, కొత్తవలస ఎస్ఐ జోగారావు ఘటనా స్థలానికి వెళ్లి, పరిశీలించారు. విజయనగరం నుంచి క్లూస్ టీం వచ్చి వేలిముద్రలను సేకరించింది. రవిప్రకాష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ కేసు నమోదు చేయగా, ఎస్ఐ దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యుత్ తీగ తగిలి భవన కార్మికుడు మృతి



-మక్కువ (మన్యం) సెప్టెంబర్ 15 (సందేశం టైమ్స్):మన్యం మండల కేంద్రం మక్కువ బిసి కాలనీలో భవన నిర్మాణ పనిని పరిశీలించే క్రమంలో హెచ్‌డి విద్యుత్ తీగ తలకు తగలడంతో భవన కార్మికుడు అక్కడకక్కడే మృతి చెందిన ఘటన జరిగింది. పోలీసుల వివరాల మేరకు ఇంటి పైన పిట్టగోడలు మెట్ల డూమ్ పనుల కోసం చెప్పుబుచ్చంపేట పంచాయతీ పాలకవలస గ్రామానికి చెందిన పాల గౌరీ శంకర్ అనే భవన కార్మికుడు పనిని చేస్తున్నాడు. అందులో భాగంగా ఈరోజు ఇప్పటి వరకు జరిగిన ప్లాస్టింగ్ పనులను పరిశీలన చేసేందుకు మేడ పైకి వెళ్ళాడు. మెట్ల డూమ్ పనిని పరిశీలించేందుకు పిట్టగోడ ఎక్కడంతో పైనుంచి ఉన్న హెచ్‌డి తీగలు తగలడంతో కరెంట్ షాక్‌కు గురై కింద పడిపోయి మరణించాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

## బాలునికి తీవ్రగాయాలు



ఓబులదేవరచెరువు (అనంతపురం) సెప్టెంబర్ 15 (సందేశం టైమ్స్): మండలంలోని వెంకట సాయి ఐటిఐ సమీపంలో హైవే వద జరిగిన రోడ్డు ప్రమాదంలో కదిరికి చెందిన బుదిలి అల్లాభాక్షు (50) మృతి చెందాడు. స్థానికులు తెలిపిన విరాలు మేరకు మృతుడు అల్లా బకాష్ బీడీ వ్యాపారం తీసుకొని జీవించేవాడు. వ్యాపారులు భాగంగా బైక్ లో తాను తన చిన్న కుమారుడు రియాజ్ హైవేపై కదిరి నుండి వస్తుండగా ఐటిఐ వద్ద కారు ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడ్డ అల్లా బకాష్ ను 108 లో తరలిస్తుండగా మృతి చెందాడు. అతని కుమారుడు రియాజ్ కూడా స్వల్పగాయాలు కావడంతో స్థానిక ప్రభుత్వ వైద్యశాల ప్రథమచికిత్స చేసి అతనిని కూడా కదిలికి తరలించారు. ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# దేవళం పేటకు తీరనున్న నీటి దాహర్తి



కలకడ: సెప్టెంబర్ 15 (సందేశం టైమ్స్):దేవళం పేటకు నీటి దాహర్తి తీరం ఉన్నది అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం ఎస్.సోమవరం పంచాయితీ దేవళంపేటలో నీటి ఎద్దడి చాలా రోజులుగా ఉండడంతో గ్రామస్తులు మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి విన్నవించుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో దేవళంపేటలో త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం బోరును వేయించడం జరుగుతుందని స్థానికులు తెలిపారు. ఈ నేపథ్యంలో దేవళంపేటలో వేసిన బోరు నందు 45 అడుగుల లోతుకే నీరు పడటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో నీటి ఎద్దడి నివారణకు ఎన్నో పర్యాయాలు ప్రభుత్వానికి విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన్ని పోలేదని, నేడు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవ తీసుకొని బోరును వేయించడం ఎంతో ఆనందదాయకమని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. బోరు నందు పుష్కలంగా నీరు పడటం ఖాయమని దీనితో దేవళంపేటలో నెలకొన్న నీటి ఎద్దడి శాశ్వతంగా పరిష్కారానికి రాష్ట్ర మంత్రివర్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని నీటి ఎద్దుల నివారణకు చర్యలు చేపట్టడం సంతోషమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ వేణుగోపాల్ నాయుడు, రిటైర్డ్ పోస్ట్మాన్ జబ్బర్ సాహెబ్, దాను, ఇర్ఫాన్ భాష, కాలేశా, అహ్మద్ భాషా, రవీంద్ర నాయుడు, సయ్యద్ సాహెబ్, బడా బచ్చా, పజిల్ భాష, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.. ఆలయాల సందర్శనకు కొత్త ఊరట

పోటెత్తుతున్న సెప్టెంబర్ 15 (హేలాపురి న్యూస్):గతంలో కుటుంబంతో సహా తీర్థయాత్రలకు వెళ్లేందుకు బస్సు ఎక్కాలంటే మధ్యతరగతి వారు జేబునిండా డబ్బు చూసుకోవాల్సి వచ్చేది. షాక్ కొట్టే బస్సు చార్జీలతో పాటు అక్కడి సాధారణ ఖర్చులు అన్నీ వారికి తడిపి మోపెడయ్యేవి. ఈమేరకు ఎక్కడికైనా వెళ్లేందుకు కాస్త ఆలోచించేవారు.. ఎంతో ముఖ్యమైతేనే కుటుంబంతో పాటు బయటకు కదిలేవారు. ఇక సీఎం చంద్రబాబు ) ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయడం మొదలు పెట్టడంతో మహిళల దశ తిరిగిందని చెప్పొచ్చు. దీనిలో భాగంగా స్త్రీ శక్తి పేరుతో మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఆగస్టు 15వ తేదీ నుంచి ప్రారంభించారు. ఈ పథకం అన్ని తరగతులవారికి ఎంతో వెసులుబాటు కల్పిస్తుంది. ఈ పథకాన్ని వినియోగించుకుని మహిళలు ఎన్నో ఆధ్యాత్మిక ప్రాంతాలను చుట్టేస్తున్నారు. తమ కుటుంబసభ్యులతోనో, స్నేహితులతోనో, పక్క ఇంటి వారితోనో కలిసి పలు ప్రముఖ దేవాలయాలను ఉత్సాహంగా చుట్టేస్తున్నారు. దైవదర్శనం చేసుకుని సేదతీరుతున్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్లే ఇదంతా జరుగుతోందని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ప్రముఖ క్షేత్రాల సందర్శన..

ఉచిత బస్సు ప్రయాణాల కారణంగా రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలైన ద్వారకాతిరుమల, విజయవాడ, అన్నవరం, సింహాచలం, శ్రీశైలం, కాణిపాకం, శ్రీకాళహస్తి వంటి క్షేత్రాల్లో మహిళల రద్దీ కనిపిస్తోంది. దూరంగా ఉన్న ఆలయాలతో పాటు వారికి దగ్గరలోని ఆలయాలను సైతం దర్శిస్తూ ఎంత హాయిలే ఇలా అంటూ జోష్‌తో వెళుతున్నారు. ఈ క్రమంలో ఉభయగోదావరి జిల్లాలోని ద్వారకాతిరుమల, మద్దిక్షేత్రం, వాడపల్లి, భీమవరం మావుళ్లమ్మ, పంచారామక్షేత్రాలు, పారిజాతగిరి, అప్పన్నపల్లి, వంటి ఆలయా ల్లోని దేవేరులను దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకుంటున్నారు. ద్వారకాతిరు మలలో దైవదర్శనం అనంతరం ఉచిత భోజన, ప్రసాద సౌకర్యంతో ఆ ప్రాంగణంలో మహిళలతో పోటెత్తుతున్నాయి. బస్సులు సైతం అ?ధిక శాతం మంది మహిళలతోనే నిండిపోతున్నాయి. ఆక్యుపెన్సీ పెరిగిందని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. త్వరలోనే మరిన్ని కొత్త బస్సులు వస్తాయని.. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది ఉండదని వారు వివరిస్తున్నారు.

మార్మోగిన గోవింద నామస్మరణ




శ్రీనివాసా గోవిందా.. శ్రీవేంకటేశా గోవిందా.. అంటూ గోవిందనామాలతో శ్రీవారి క్షేత్రం మార్మో గింది. రెండో సెలవు రోజు కావడం, అందులోనూ స్వామికి ప్రీతికరమైన రోజు కావడంతో ఆలయానికి ఉదయం నుంచి భక్తులు వచ్చారు. దాదాపు 20వేల మంది వరకు భక్తులు వచ్చి ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. స్వామి దర్శన అనంతరం నిత్యాన్నదాన సదనంలో అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# కల్తీ మద్యం కలకలం



## అవలంగిలో పట్టుబడిన కల్తీ మద్యం

## అవలంగిలో ఇటీవల భారీగా పట్టుబడిన వైనం

## ప్రీమియం బ్రాండ్లలో చీప్‌లిక్కర్

## మద్యంలో ఒడిశా సారా కలిపి విక్రయాలు

సెప్టెంబర్ 15 (సందేశం టైమ్స్):ఈ నెల 3న సారవకోట మండలం అవలంగిలో కల్తీ మద్యం గుట్టు రట్టయింది. ఎక్సైజ్ అధికారుల తనిఖీల్లో 212 లీటర్ల కల్తీ మద్యం, 1700 ఖాళీ సీసాలు, మూతలు, లేబుల్స్ పట్టుబడ్డాయి. మద్యంసాసీలకు సీల్ తీసి తక్కువ ఖరీదు మద్యాన్ని కలిపేసి విక్రయించేందుకు సిద్ధంగా ఉంచినట్టు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. బ్రాండెడ్ మద్యం కల్తీ చేసే పరికరాలతోపాటు కొంత సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.జిల్లాలో కల్తీ మద్యం విక్రయాలు కొనసాగుతూనే ఉన్నాయి. జిల్లావ్యాప్తంగా 158 ప్రైవేటు మద్యం దుకాణాలు ఏర్పాటయ్యాయి. చాలా ప్రాంతాల్లో కల్తీ మద్యం విక్రయిస్తున్నట్టు ఆరోపణలున్నాయి. గతంలో కల్తీ మద్యంలో ఆరితేరిన వారు షాపుల్లో దర్శనమిస్తుండడంతో ఈ అనుమానాలు బలపడుతున్నాయి. వైసీపీ హయాంలో మద్యం విధానం అస్తవ్యస్తంగా ఉండేది. అప్పట్లో ప్రభుత్వమే నేరుగా మద్యం దుకాణాలు నడిపేది. నాసిరకం మద్యం అమ్మకాలు జరిగేవి. దీంతో జిల్లాలో పొరుగు మద్యం ఎక్కువగా చలామణిలో ఉండేది. ఇదే అదునుగా కల్తీ మద్యం సైతం రాజ్యమేలేది. ఆమదాలవలసలో అప్పట్లో భారీ డంప్ లభ్యమైంది. జిల్లా మీదుగా ఒడిశా మద్యం తరలింపు, తెలంగాణ నుంచి మద్యం దిగుమతి.. ఇలా రకరకాల ఘటనలు వెలుగుచూశాయి. మరోవైపు జే బ్రాండ్ మద్యం అమ్మకాలతో ప్రజారోగ్యం సైతం క్షీణించింది. ఆపై మద్య నిషేధం చేస్తామన్న జగన్ హామీ అటకెక్కింది. ఏడాదికి 25శాతం షాపులు మూసివేయిస్తానన్న హామీ కూడా కార్యరూపం దాల్చలేదు. ఇలా వైసీపీ హయాంలో మద్యం పాలసీ అబాసుపాలైంది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం నాణ్యమైన మద్యం అందిస్తామని హామీ ఇచ్చింది. అందుకు తగ్గట్టుగానే పాత ప్రీమియం బ్రాండ్లన్నీ అందుబాటులోకి వచ్చాయి. అయితే ఇప్పుడు కూడా కల్తీ మద్యం వెలుగుచూస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల సారవకోట మండలం అవలంగిలో పెద్దఎత్తున కల్తీ మద్యం పట్టుబడడం చర్చనీయాంశంగా మారింది. వైసీపీ హయాంలో కోటబొమ్మాళి ప్రభుత్వ మద్యం దుకాణంలో కల్తీ జరిగింది. కోర్టులో నడుస్తున్న ఆ కేసులో సూత్రధారిగా ఉన్న అప్పటి సూపర్‌వైజర్.. తాజాగా అవలంగిలో కల్తీ మద్యంతో పట్టుబడడం గమనార్హం. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మేల్కొనకపోతే మాత్రం వైసీపీ మరక అంటడం ఖాయమని పలువురు పేర్కొంటున్నారు.అలా కలిపేస్తున్నారు..జిల్లాలో చాలా ప్రాంతాల్లో మద్యం అడల్ట్రేషన్, కార్కింగ్ జరుగుతున్నట్టు ఆరోపణలున్నాయి. ప్రీమియం బ్రాండ్ మద్యం సీసాల్లో చీప్‌లిక్కర్ మద్యాన్ని కలపడం, చీప్ లిక్కర్‌లో నీరు వేయడం వంటివి చేసి విక్రయిస్తున్నారు. అవలంగిలో ప్రధానంగా ఆఫీసర్ చాయ్స్ (ఓసీ), ఏపీ బ్లాక్, సిల్వర్ స్టిక్ బ్రాండ్లతో ప్రీమియం బ్రాండ్లను కల్తీ చేస్తున్నట్టు బయటపడింది. ఎక్సైజ్ అధికారులు ఆ గ్రామానికి దగ్గర్లో ఉన్న దుర్గా వైన్‌షాపును తనిఖీ చేయగా 54 కల్తీ మద్యం బాటిళ్లు దొరికాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ప్రతి సీసాపై ఏపీ బేవరజేస్ కార్పొరేషన్‌కు సంబంధించి లేబుల్ ఉంటుంది. సీల్ ఏమాత్రం తెగకుండా సీసామూతను ఓ యంత్రంతో లేపుతారు. వాటిలో మద్యాన్ని కల్తీ చేసి అనుమానం రాకుండా సీల్‌తో కూడిన మూతను మళ్లీ వేస్తారు. జిల్లావ్యాప్తంగా కల్తీమద్యంపై ఫిర్యాదులు వస్తున్నా.. మామ్మూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.ఇప్పటికీ ఒడిశాలో సారా చలామణిలో ఉంది. అక్కడ అధికారికంగానే అమ్ముతున్నారు. సరిహద్దు ప్రాంతాల నుంచి సారా తక్కువ ధరకు తెచ్చి ఇక్కడి మద్యంలో కల్తీ చేస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో సైతం కన్స్యూమబుల్ అనే ఆల్కాహాల్ దొరుకుతుంది. తక్కువ ధర ఆపై ఎక్కువ నిషా ఉండడంతో అక్కడి నుంచి దీనిని తెచ్చి మద్యంలో కలిపేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం కల్తీ మద్యంపై దృష్టిపెట్టకపోతే మాత్రం జిల్లాలో సైతం పాత పరిస్థితులే పునరావృతం అవుతాయి. అందుకే మద్యం షాపుల్లో తనిఖీలు, అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులు కట్టుదిట్టం చేయడం, ఈగల్ టీమ్‌ను మరింత బలోపేతం చేస్తేనే మంచిదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## రాష్ట్రంలో కొత్తగా 17 అగ్నిమాపక కేంద్రాలు



రాజమహేంద్రవరం సిటీ, సెప్టెంబర్ 15 (సందేశం టైమ్స్): రాష్ట్రంలో నూతనంగా 17 అగ్నిమాపక కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు 15వ ఆర్థిక సంఘం అనుమతించిందని రాష్ట్ర అగ్నిమాపకశాఖ డైరెక్టర్ జనరల్ పీవీ రమణ తెలిపారు. రాజమహేంద్రవరంలోని ఆర్యాపురం అగ్నిమాపక కేంద్రంలో ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడారు. 15వ ఆర్థిక సంఘం అగ్నిమాపక శాఖకు రూ.252 కోట్లు బడ్జెట్ కేటాయించిందని, ఫేజ్-1లో రూ.72 కోట్లను విడుదల చేసిందని చెప్పారు.

## సైక్లింగ్‌తో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు




కర్నూలు క్రైం,సెప్టెంబర్ 15 (హేలాపురి న్యూస్):సైక్లింగ్ ద్వారా శారీరక ధృఢత్వం, ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ అన్నారు. స్థానిక కొండారెడ్డి బురుజు వద్ద ఆదివారం సన్ డేస్ ఆన్ సైకిల్ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ కొండారెడ్డి బురుజు నుంచి ప్రారంభమై పాత కంట్రోల్ రూం కిడ్స్ వరల్డ్ మీదుగా రాజ్‌విహార్ వరకు చేరుకుని అక్కడి నుంచి తిరిగి జిల్లా పోలీస్ కార్యాలయం వరకు కొనసాగింది. అనంతరం కృష్ణమోహన్ విలేకరులతో మాట్లాడారు. సైక్లింగ్ ద్వారా పర్యావరణానికి హాని కలగదన్నారు. ప్రతి ఒక్కరూ శారీరక వ్యాయామానికి కొంత సమయం కేటాయించాలన్నారు. వ్యాయామాల ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ప్రతి ఆదివారం పోలీసులు, ప్రజలు సైక్లింగ్ కార్యక్రమంలో పాల్గొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ నారాయణ, ఆర్ఎసఐలు, ఏఆర్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

## 90 శాతం రేషన్ పంపిణీ



ఉండి, సెప్టెంబర్ 15 (సందేశం టైమ్స్):సెప్టెంబరు నెలకు సంబంధించి రేషన్ సరుకుల పంపిణీకి చివరి తేదీ 15వతేదీ సోమవారంతో ముగుస్తుంది. సాయంత్రం నాటికి జిల్లాలో సుమారుగా 90 శాతం పంపిణీ పూర్తయినట్టు సివిల్ సప్లయిస్ అధికారులు తెలిపారు. ఇంకా 56 వేల మంది లబ్ధిదారులు తీసుకోవలసి ఉంది. సివిల్‌సప్లయిస్ అధికారులు రేషన్ డీలర్లను అప్రమత్తం చేశారు. జిల్లాలో రేషన్‌కార్డుదారులకు ఉచితంగా బియ్యం, పంచదార అరకిల్లో రు.17 లకు అందిస్తున్నది. జిల్లావ్యాప్తంగా 5 లక్షల 57 వేల 79 మంది కార్డుదారులు ఉండగా ఆదివారం సాయంత్రానికి 4 లక్షల 97 వేల 500 మంది రేషన్ సరుకులు తీసుకున్నారు. ఇంకా 59 వేల 579 మంది తీసుకోవలసి వున్నట్లు సివిల్ సప్లయిస్ అధికారులు చెబుతున్నారు. సోమవారం చివరిరోజు కావడంతో డీలర్లు అంతా ఉదయమే దుకాణాలను తెరిచి రేషన్ అందించాలని అధికారులు సూచిస్తున్నారు. ఒక పక్క రేషన్ పంపిణీ, మరొ పక్క కొత్తకార్డులు అంద జేయడంపై డీలర్లను అధికారులు అభినందించారు. రేషన్‌కార్డు దారులకు వేగవంతంగా రేషన్ బియ్యం, పంచదార వంటివస్తువులను అందించేందుకు డీలర్లకు కొత్త ఈ%-% పాస్ యంత్రాలను అందించారు. జిల్లాలో మొత్తం 1052 రేషన్ షాపులు ఉండగా వాటి అన్నింటికి ఈ పాస్‌యంత్రాలు పౌరసరఫరాల శాఖకు అందాయి. దీంతో గత రెండు రోజులుగా యంత్రా లను మండలలా వారీగా డిలర్స్‌ను రప్పించి అందిస్తున్నారు. గత ఈ%-%పాస్ యంత్రాలు 2జితోను బటన్ సిస్టంతో పనిచేసేవి. దీనివల్ల సిగ్నల్ సరిగ్గా లేకపోవటం, అంకెలు పడకపోవటం, మిషన్‌లు ఇచ్చి చాలా కాలం అవ్వటం వల్ల ఇబ్బందులు రావటంతో వాటి స్థానంలో కొత్త టెక్నాలజీ మిషన్‌లు అందుబాటులోకి తీసుకువచ్చారు. 5జీ నెట్‌తో కూడి, టచ్ స్క్రీన్‌తో ఉండే ఈ మిషన్‌లు డీలర్స్‌కు అందించారు. దీనివల్ల సిగ్నల్ పూర్తిస్థాయిలో అందటంతోపాటు వేగంగా పని చేస్తుందని అధికారులు తెలిపారు. మిషన్ తీసుకున్న గంట తరువాత వినియోగంలోకి తీసుకోవచ్చునని తెలిపారు. మండలలా వారీగా కార్డు దారుల వివరాలను నమోదు చేసి వారికి అందిస్తున్నామని తెలిపారు. మరో 5 మండలాలకు సంబందించి మిషన్‌లు అందిస్తే నూరుశాతం పంపిణీ పూర్తి అవుతుందని తెలిపారు. 15వ తేది సోమవారం రేషన్ ఇచ్చేందుకు ఆఖరు కావటంతో మిగిలిన డీలర్స్‌కు మంగళవారం అందించనున్నారు.

# తీరంలో ఘోరం

## రుషికొండ బీచ్‌లో పోలీసులు, బయటపడిన విద్యార్థులు


## రుషికొండ వద్ద సంద్రంలో ఇద్దరు విద్యార్థులు గల్లంతు

## ప్రమాదం నుంచి బయటపడిన మరో ఇద్దరు



సాగర్‌నగర్,సెప్టెంబర్ 15 (హేలాపురి న్యూస్):రుషికొండబీచ్‌కు కొద్ది దూరంలో సముద్రస్నానాలకు దిగిన ఇద్దరు విద్యార్థులు కెరటాల ఉధృతికి గల్లంతయ్యారు. మరో ఇద్దరు ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. ఈ సంఘటన సాయంత్రం జరిగింది. వివరాలిలా ఉన్నాయి...పోతినమల్లయ్యపాలెం సాంకేతిక కళాశాల ప్రాంతంలో నివాసం ఉంటున్న నలుగురు విద్యార్థులు సాయంత్రం ఐదు గంటల సమయంలో రుషికొండ బీచ్‌కు వచ్చారు. అక్కడ కాసేపు సరదాగా గడిపి సముద్ర స్నానాలకు ఉపక్రమించారు. అయితే పోలీసులు, లైఫ్‌గార్డులు అలర్ట్ చేయడం, హెచ్చరికలు జారీ చేస్తుండడంతో అక్కడికి కాస్త దూరంలో స్నానానికి ఉపక్రమించారు. సముద్రంలో దిగి స్నానం చేస్తుండగా ఒక్కసారిగా ఎగసిపడిన అలల తాకిడికి చెల్లాచెదురయ్యారు. వీరిలో చంద్రపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న మామిడిశెట్టి శ్యామన్‌సాయి (14), శ్రీకృష్ణ స్కూల్‌లో పది విద్యార్థి మండల సంజయ్ (15) కెరటాల తాకిడికి గల్లంతయ్యారు. బోయపాలెం ఈస్ట్రన్ విశాఖ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ముకల సాగర్ (15), ఎంవీపీ శ్రీచైతన్య స్కూల్‌లో పదోతరగతి చదువుతున్న తెన్ను బాలాదిత్య (15) సురక్షితంగా బయటపడ్డారు.

## ఓజోన్ పొరను కాపాడుకోవడం అందరి బాధ్యత



సెప్టెంబర్ 15 (హేలాపురి న్యూస్):ఓజోన్ పొరను కాపాడుకోవడం అందరి బాధ్యత అని ఎపి నేషనల్ గ్రీన్ కోర్ జిల్ల సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా ఎపి నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చిత్రలేఖనం, ఏకపాత్రాభినయం పోటీలు జరిగాయి. స్థానిక వివేకానంద పార్క్‌లోని శాఖ గ్రంథాలయంలో జరిగిన పోటీల్లో 6వ తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుతున్న పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓజోన్ పొర రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పర్యావరణాన్ని కాపాడే అలవాట్లు చిన్ననాటి నుంచే అలవర్చుకుంటే భవిష్యత్తు సురక్షితం అవుతుందన్నారు. ఈ తరహా పోటీలు పిల్లల్లో చైతన్యాన్ని పెంచడంలో చాలా ముఖ్యమైన వేదికలన్నారు. ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల, ఎన్‌ఎస్‌ఎస్ పిఒ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ పిల్లల్లో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించేందుకు ఈ పోటీలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. గ్రంథాలయ పరిపాలనాధికారి ములంపాక శ్రీనివాసరావు మాట్లడుతూ చిత్రలేఖనం, ఏకపాత్రాభినయం వంటి సృజనాత్మక రంగాల ద్వారా ఈ అంశం మరింత బలంగా మేధస్సులో నాటుకుపోతుందన్నారు. పిల్లి గోవిందరాజులు ప్రదర్శించిన పర్యావరణపై పప్పెట్ షో అందరిని అలరించింది. ఈ కార్యక్రమంలో వివిఎస్‌వి.రమణమూర్తి, కెపిఎల్.లత, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో విజేతలకు ఈ నెల 16వ తేదీన నిర్వహించే ప్రపంచ ఓజోన్ దినోత్సవం కార్యక్రమంలో బహుమతులు ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# వైద్య ఆరోగ్య శాఖకు ఆర్థిక సుస్తీ

**అరకొర నిధులిస్తున్న ప్రభుత్వం**
**ఔషధ సరఫరాపై చేతులెత్తేసిన ఏజెన్సీలు**
**ఆరోగ్యశ్రీ బిల్లులే రూ.1080 కోట్లు పెండింగ్!**
**టీజీఎంఎస్ఐడీసీ ఔషధ బకాయిలు రూ.1019 కోట్లు**



హైదరాబాద్, సెప్టెంబర్ 15 (సందేశం టైమ్స్): రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖను 'ఆర్థిక' సుస్తీ చేసింది. అత్యవసర శాఖకు ప్రభుత్వం అరకొర నిధులు విడుదల చేస్తోంది. ఈ శాఖలోని ఏ విభాగానికీ సకాలంలో బిల్లులు చెల్లించడం లేదు. ఓ వైపు ప్రైవేటు ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తామని హెచ్చరించగా.. మరోవైపు ఆస్పత్రుల్లో కనీస ఔషధాలు ఉండట్లేదు. మందులు సరఫరా చేసే ఏజెన్సీలు సైతం బిల్లులు రాక చేతు లెత్తేస్తున్నాయి. దీంతో పేదలకు వైద్యసేవలందించే ఈ విభాగం కుప్పకూలే పరిస్థితి నెలకొంది. వైద్య ఆరోగ్యశాఖలో అన్ని విభాగాలకు కలిపి సుమారు రూ.3 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. వైద్యఆరోగ్యశాఖలో ప్రతి నెలా సగటున కనీసం రూ.535 కోట్లు అవసరం అవుతున్నాయి. వైద్య విధాన పరిషత్ ఆస్పత్రులు, బోధనాస్పత్రుల్లో రోగులకిచ్చే డైట్ చార్జీలకు నెలకు రూ.8.5 కోట్లు కావాలి. రాష్ట్రంలోని అన్ని ఆస్పత్రుల్లో ఔషధాలకు రూ.50 కోట్లు, పారిశుధ్య, భద్రత, రోగుల సంరక్షణ సిబ్బందికి రూ.31 కోట్లు, అద్దెలకు రూ.2 కోట్లు, విద్యుత్తు బిల్లులకు రూ.10.08 కోట్లు, ఇతర ఖర్చు లకు రూ.0.65 కోట్లు కావాలి. వీటితో పాటు అత్యవసర సేవలందించే విభాగాల్లో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న వైద్యులు, స్టాఫ్‌నర్సులకు రూ.185.58కోట్లు కావాలి. జూనియర్ డాక్టర్లు, ఇతరుల స్టయిపెండ్ కోసం ప్రతి నెలా రూ.47.34 కోట్లు అవసరం అవుతున్నాయి. ఇక ఆస్పత్రుల్లో సివిల్ పనులు, కొత్త నిర్మాణాలకు రూ.100 కోట్లు కావాల్సి వస్తోంది. ఆరోగ్యశ్రీ బిల్లుల చెల్లింపు కోసం కనీసం రూ.100 కోట్లు కావాలి. మొత్తం మీద ప్రతినెలా రూ.535 కోట్లు కావాలి. కానీ, ఆర్థిక శాఖ నుంచి ఇందులో పావు వంతు నిధులు కూడా విడుదల కావడం లేదని వైద్య వర్గాలు చెబుతున్నాయి. ఆరోగ్యశ్రీకి నెలకు రూ.50 కోట్లు, తెలంగాణ రాష్ట్ర వైద్య సేవలు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టీజీఎంఎస్ఐడీసీ)కు మరో రూ.50 కోట్లు, జూడాల స్టయిపెండ్ మాత్రమే విడుదల చేస్తున్నారు. మిగతా అవసరాలకు ఒక్క రూపాయి కూడా చెల్లించడం లేదని అంటున్నారు. ఔషధ కార్పొరేషన్‌కు చెల్లించే 50 కోట్లు కూడా ఒక నెల మందుల బిల్లుల కోసం ఇస్తే.. మరో నెల ఆస్పత్రుల నిర్మాణాల కోసం విడుదల చేస్తున్నారు.వైద్య ఆరోగ్యశాఖలో పెండింగ్ బిల్లులు సుమారు రూ.3000 కోట్ల పైచిలుకు ఉన్నాయని వైద్య వర్గాలు చెబుతున్నాయి. ఆరోగ్యశ్రీ కింద ఆస్పత్రులకు రూ.1080 కోట్లు బకాయిలున్నాయి. అలాగే టీజీఎంఎస్ఐడీసీకి రూ.1019 కోట్లు, కాంట్రాక్టు వైద్యులు, ఇతర మానవ వనరుల వేతనాలకు రూ.226 కోట్లు, విద్యుత్తు బకాయిలు రూ.195 కోట్లు, ఐహెచ్ఎఫ్ఎంఎస్ సిబ్బంది వేతనాలు రూ.89 కోట్లు, డైట్ బిల్లులు రూ.7.23 కోట్లు, అద్దెలు రూ.11 కోట్లు, స్టయిపెండ్ రూ.8.11 కోట్ల బకాయులు ఉన్నాయి. ఇవిగాక జాతీయ ఆరోగ్య మిషన్ కింద కేంద్రం ఇచ్చే నిధులకు రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం మ్యాచింగ్ గ్రాంట్ కలపాలి. అందులోనూ రూ.158 కోట్లు పెండింగ్ పెట్టారు. వీటితో పాటు ఉద్యోగుల మెడికల్ రీయింబర్స్‌మెంట్ బకాయులు కూడా పెద్దమొత్తంలో ఉన్నాయని వైద్యవర్గాలు పేర్కొన్నాయి.ఇక ప్రైవేటు నర్సింగ్ కాలేజీల్లో చదివే విద్యార్థులకు స్టయిపెండ్ రెండు మూడేళ్లుగా చెల్లించడం లేదు. ఇవి కూడా రూ.100 కోట్ల వరకు పెండింగ్ ఉన్నట్లు యాజమాన్యాలు చెబుతున్నాయి. వాస్తవానికి ఇందులో కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు ఇస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం మరో 40 శాతం ఇస్తే.. ఆ మొత్తం విడుదలవుతుంది. రాష్ట్ర సర్కారు 40 శాతం విడుదల చేయకపోవడంతో రెండు మూడేళ్లుగా ప్రైవేటు కాలేజీల్లో చదివే నర్సింగ్ విద్యార్థులకు స్టయిపెండ్ నిలిచిపోయింది. అక్కడ చదివే వారిలో మెజారిటీ విద్యార్థులు ఎస్సీ, ఎస్టీలేనని వైద్యవర్గాలు పేర్కొంటున్నాయి.

# సూడాన్ దేశస్థుడి బహిష్కరణ

హైదరాబాద్‌సిటీ, సెప్టెంబర్ 15 (సందేశం టైమ్స్): స్టూడెంట్ వీసాపై వచ్చి.. గడువు ముగిసి 12 ఏళ్లు అవుతున్నా భారత్‌లోనే ఉంటూ మాదక ద్రవ్యాల దందాకు పాల్పడుతున్న సూడాన్ దేశస్థుడిని హెచ్ న్యూ పోలీసులు దేశ బహిష్కరణ చేశారు. హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ డీసీపీ వై.వి.సుధీంద్ర తెలిపిన వివరాల ప్రకారం సూడాన్ దేశానికి చెందిన జబల్ అలియాస్ కుర్బా(34), 2012లో నగరానికి వచ్చి అద్దెంటిలో దిగాడు. ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో చదువును మధ్యలోనే ఆపేశాడు. టాంజానియా దేశస్థునితో కలిసి మాదక ద్రవ్యాలకు అలవాటుపడ్డాడు. 12 ఏళ్లలో మూడుసార్లు డ్రగ్స్ అమ్ముతూ పోలీసులకు పట్టుబడి, జైలు పాలయ్యాడు. ఇలాంటి అక్రమార్కులను దేశం నుంచి బహిష్కరించాలన్న సీపీ సీవీ ఆనంద్ ఆదేశాల మేరకు అతనిపై ఉన్న కేసుల విచారణ పూర్తిచేసి, న్యాయ పరమైన చిక్కులను అధిగమించడానికి పోలీసులు ఏడాది కాలంగా కృషి చేయాల్సి వచ్చింది. ఎట్టకేలకు ఢిల్లీలో సూడాన్ ఎంబసీ నుంచి ప్రయాణ పత్రాన్ని పొందిన పోలీసులు.. శుక్రవారం ముంబై విమానాశ్రయం నుంచి పంపించారు.

# సాగర్ అన్ని గేట్ల ద్వారా నీరు



విజయపురిసౌత్ : సెప్టెంబర్ 15 (సందేశం టైమ్స్):శ్రీశైలం ప్రాజెక్టు నుండి నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు నీటి ప్రవాహం పెరిగిన నేపథ్యంలో సాగర్ 26 గేట్లలో 16 గేట్లను 5 అడుగుల వరకు, 10 గేట్లను 10 అడుగుల వకు ఎత్తి 2,23,564 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కుడి కాల్వ ద్వారా 9500 క్యూసెక్కులు, ఎడమ కాల్వ నుండి 3090, ప్రధాన విద్యుత్ కేంద్రం నుండి 33332, ఎస్ఎల్‌బిసి నుండి 2400, వరద కాల్వ నుండి 300, మొత్తంగా 2,73,512 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. సాగర్‌కు ఇన్‌ఫ్లో 240023 క్యూసెక్కులు కాగా ఔట్‌ఫ్లో 322134 క్యూసెక్కులగా ఉంది. నీటి మట్టం ప్రస్తుతం 588.30 అడుగులు వద్ద ఉంది. ఇది 306.9878 టీఎంసీలకు సమానం.

# 22,000 కిలోమీటర్ల సైకిల్ యాత్ర



కొడిమ్యాల, సెప్టెంబర్ 15 (సందేశం టైమ్స్): కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన వెల్మ నర్సింహ రామాను జదాసన్(33) అలియాస్ సుదర్శన్‌రెడ్డి అనే యువకుడు దేశవ్యాప్తంగా సైకిల్‌పై 108 వైష్ణవ ఆలయాలను దర్శించుకున్నాడు. నర్సింహా రామానుజదాసన్ సైకిల్‌పై గత ఏడాది ఆగస్టు 23న సైకిల్‌పై యాత్ర ప్రారంభించి ఏడాది కాలంలో సైకిల్‌పై 22,000 కిలోమీటర్లు ప్రయాణించి వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశాడు. మండల కేంద్రానికి చెందిన వైష్ణవ భక్తులైన వెల్మ మల్లారెడ్డి-కాంతమ్మ దంపతుల చిన్న కుమారుడైన సుదర్శన్‌రెడ్డి డిగ్రీ వరకు చదువుకున్నాడు.చిన్నప్పటి నుంచి వైష్ణవ భక్తుడైన సుదర్శన్‌రెడ్డి రెండు సంవత్సరాల క్రితం చిన్న జీయర్‌స్వామి వద్ద ఉపదేశం పొంది తన పేరును వెల్మ నర్సింహ రామానుజదాసన్‌గా మార్చుకున్నాడు. అనంతరం సాత్విక ఆహారం భుజిస్తూ వైష్ణవ ఆలయాల దర్శనానికి సైకిల్‌పై బయలుదేరాడు. మొదట తమిళనాడులోని శ్రీరంగనాథస్వామి, కేరళలోని అనంత పద్మనాభస్వామి ఆలయం, ముక్తీనాథ్, బద్రీనాథ్‌బీ తిరుపతి వేంకటేశ్వరస్వామి, అహోబిలం లక్ష్మీనర్సింహ స్వామి ఆలయాలతో పాటు పలు విష్ణు దేవాలయాలను దర్శించుకున్నాడు. దేశంలోని 108ఆలయాలను దర్శించుకొని ఆదివారం కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామానికి చేరు కొని లక్ష్మీనర్సింహస్వామి దర్శనం చేసుకున్నాడు. అనంతరం కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధిలో రాత్రి బసచేసి సోమవారం సాయంత్రం కొడిమ్యాలకు రానున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

# స్కానింగ్ సెంటర్ల అక్రమ వసూళ్లు



**పలు స్కానింగ్ సెంటర్ల అక్రమ దందా**
**బోర్డుపై ఓ రేటు...వసూలు చేసేది మరో రేటు**
**సీటీ స్కాన్, ఎంఆర్ఐ, ఎక్స్‌రేలకు అంతా రెఫరల్**
**పలు సెంటర్లలో టెక్నీషియన్లుగా జూనియర్లు**
**నామమాత్రంగా అధికారుల తనిఖీలు**

జగిత్యాల సెప్టెంబర్ 15 (సందేశం టైమ్స్):జిల్లాలోని పలు ప్రాంతాల్లో స్కానింగ్‌సెంటర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రజలను దోచుకుంటున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ధరల నియంత్రణ లేకపోవడంతో ఒక్కోస్కానింగ్ సెంటర్‌లో పరీక్షలకు ఒక్కో రకంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. కొన్నిసెంటర్ల నిర్వాహకులు రెఫరల్ డాక్టర్లకు కమీషన్లు ముట్టజెబుతూ లక్షల రూపాయలు సంపాదిస్తున్నారనే ఆరోపణలున్నాయి.ప్రధానంగా జగిత్యాలతో పాటు కోరుట్ల, మెట్‌పల్లి, ధర్మపురి, రాయికల్ తదితర ప్రాంతాల్లో ఈ దందా జోరుగా సాగుతోంది. గర్భిణులతో పాటు ఇతరులకు చెస్ట్, గ్యాస్ట్రో, లివర్ తదితర సమస్యలు తెలుసుకునేందుకు సంబంధిత వైద్యులు స్కానింగ్‌కు రిఫర్ చేస్తుంటారు. గాయాలు, తలనొప్పి, చెస్ట్, నరాల సమస్య ఎదుర్కొనే రోగులకు ఆర్థో, ఇతర వైద్యులు ఎక్కువగా ఎక్స్‌రే, సీటీస్కాన్, ఎమ్ఆర్ఐలను రాస్తుం టారు. అందులో వచ్చే రిపోర్టు ఆధారంగానే వైద్యు లు చికిత్స చేస్తారు.ఎక్స్‌రే కోసం రూ.500 నుంచి రూ.1200, స్కానింగ్‌కు రూ.800నుంచి రూ.2000వరకు రోగుల నుంచి నిర్వాహకులు వసూలు చేస్తున్నారు. ఇక సిటీస్కాన్, ఎమ్ఆర్ఐల విషయానికొస్తే ఫీజులు వేలల్లో ఉంటు న్నాయి. జిల్లా వ్యాప్తంగా సుమారు 80వరకు అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లు, పదుల సంఖ్యలో ఎక్స్‌రే, సిటీ స్కాన్, ఎమ్ఆర్ఐలు ఉన్నాయి. పలు సెంట ర్లలో ధరల నియంత్రణ పాటించడం లేదు. పేరుకు మాత్రమే ధరలబోర్డు ప్రదర్శిస్తూ ఇష్టారీతిన వసూ లుచేస్తూన్నారని రోగుల బంధువులు ఆరోపిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న స్కానింగ్ సెంటర్లలో తనిఖీలు చేయాల్సిన వైద్యారోగ్యశాఖ అటువైపు కనెత్తి చూడటం లేదనే విమర్శలు వస్తున్నాయి.జిల్లాలో పలువురు సీనియర్ వైద్యులు సొంతగా ఆసుపత్రులు నడుపుతూ అవసరం ఉంటేనే ఎక్స్‌రే, స్కానింగ్, సీటీస్కాన్, ఎమ్ఆర్ఐ చేయించుకోవాలని రోగులకు సలహా ఇస్తున్నారు. కానీ కొన్ని మేనేజ్‌మెంట్ ఆసుపత్రుల్లోని వైద్యులు మాత్రం ప్రతి చిన్న సమస్యకు ఎక్స్‌రే, సిటీస్కాన్, స్కానింగ్, ఎమ్ఆర్ఐలు రాస్తున్నారు. ఇలా రిఫరల్ దందా చేస్తూ కొంతమంది వైద్యులు కమీషన్లు తీసుకుంటున్నారని బహిరంగంగా చర్చించుకుంటున్నారు. రూ.1000 ఫీజుకు రూ.300 చొప్పున కమీషన్ తీసుకుంటున్నట్లు సమాచారం.ఎక్స్‌రే, స్కానింగ్, సిటీస్కాన్, ఎమ్ఆర్ఐ ఏది తీయాలన్నా అనుభవం, అర్హత ఉన్న టెక్నీషియన్ ఉండాలి. డీఎమ్ ఐటీ (డిప్లొమా ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నాలజీ) కోర్సు చేసి శిక్షణ తీసుకోవాల్సి ఉంటుంది. అయితే మల్టీ, సూపర్ స్పెషాలటీ, పెద్ద ప్రైవేట్ ఆసుపత్రుల్లో టెక్నీషియన్లకు రూ.35వేల నుంచి 50వేల వరకు వేతనాలు ఇవ్వాల్సి ఉం టుంది. దీంతో జూనియర్లకు రూ.20వేలలోపు జీతాలు ఇచ్చి నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్నారు. జూనియర్లు ఇచ్చే స్కానింగ్ రిపోర్టులో తేడా వస్తే ఎవరు బాధ్యత వహిస్తారనేది ప్రశ్నార్థకంగా మిగులుతోంది.జిల్లాలోని అన్ని స్కానింగ్ సెంటర్లలో ఇప్పటికే తనిఖీలు చేశాం. నిబంధనలు పాటించాలని పలుమార్లు హెచ్చ రించాం. స్కానింగ్ విషయంలో తప్పుడు రిపోర్టులు ఇచ్చినట్లు మా దృష్టికి వస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. సెంటర్లలో ప్రత్యేకబృందం సైతం తనిఖీలు చేస్తూనే ఉంది. నిబంధనలు పాటించని ఎక్స్‌రే, స్కానింగ్, సిటీ స్కాన్, ఎమ్ఆర్ఐ తదితర సెంటర్ల నిర్వాహకులపై చర్యలు తప్పవు. బాధితులు ఎవరైనా ఉంటే నేరుగా జిల్లా వైద్య మరి యు ఆరోగ్య శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలి.

# ప్రహరీ గోడ కూలిన ఒకరు మృతి పలువురికి గాయాలు



హైదరాబాద్, సెప్టెంబర్ 15 (సందేశం టైమ్స్):రంగారెడ్డి జిల్లా గుండ్ల పోచంపల్లి మున్సిపాల్టీలోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం నెలకొంది. ల రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా.. సోమవారం తెల్లవారుజామున స్థానిక వీ కన్వెన్షన్ హాల్ ప్రహరీ గోడ కూలింది. ఈ ప్రమాదంలో ఒకరు మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై స్థానికులు వెంటనే స్పందించి.. పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని.. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించినట్లు సమాచారం. ఇక మృతదేహాన్నిసైతం పోలీసులు స్వాధీనం చేసుకుని.. పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.మృతుడు గగన్ (50)గా పోలీసులు గుర్తించారు. ఇక వీ కన్వెన్షన్ హాల్ ప్రహరీ గోడను అనుకుని అపర్ణ ఆర్ఎంసీ కంపెనీలో పని చేస్తున్న కార్మికులు షెడ్లుగా వేసుకుని వారు నివాసం ఉంటున్నారు.

# తిరుమల కొండలు, ఎర్రమట్టి దిబ్బలకు అంతర్జాతీయ గుర్తింపు



న్యూఢిల్లీ , సెప్టెంబర్ 15 (సందేశం టైమ్స్):కలియుగ వైకుంఠంగా ప్రసిద్ధి చెందిన తిరుమల కొండలతోపాటు విశాఖలోని ప్రఖ్యాత ఎర్రమట్టి దిబ్బలకు అంతర్జాతీయ గుర్తింపు దక్కింది. సహజ వారసత్వ సంపదలైన తిరుమల కొండలు, విశాఖ ఎర్రమట్టి దిబ్బలు సహా భారత్‌లోని ఏడు ప్రదేశాలు ప్రపంచ వారసత్వ గుర్తింపు కోసం యునెస్కో రూపొందించిన తాత్కాలిక జాబితాలో చోటు దక్కించుకున్నాయి. ఈ జాబితాలో మహారాష్ట్రలోని పాంచ్‌గని, మహాబలేశ్వర్ ప్రాంతాల్లో ఉన్న డెక్కన్ ట్రాప్స్, కర్ణాటకలోని ఉడిపిలో ఉన్న సెయింట్ మేరీస్ ఐలాండ్ క్లస్టర్ జియోలాజికల్ హెరిటేజ్, మేఘాలయాలోని మేఘాలయన్ ఏజ్ గుహలు (ఈస్ట్ ఖాశీ హిల్స్), నాగాలాండ్‌లోని నాగా హిల్ ఓఫియోలైట్, కేరళలోని వర్కాల ఉన్నట్టు సంబంధిత అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని యునెస్కోలో భారత ప్రతినిధి బృందం 'ఎక్స్'లో ట్వీట్ చేసింది.



# క్రీడావార్తలు



## షేక్ హ్యాండివ్వని భారత క్రీడాకారులు..
## ఫిర్యాదుకు సిద్ధమైన పీసీబీ



ఇంటర్నెట్ డెస్క్: నిన్నటి మ్యాచ్‌లో పాక్ ఆటగాళ్లతో టీమిండియా సభ్యులు కరచాలనం చేయకపోవడంతో మొదలైె వివాదం అంతకంతకూ ముదురుతోంది. ఈ విషయంలో భారత్‌పై ఫిర్యాదు చేసేందుకు పాక్ క్రికెట్ బోర్డు సిద్ధమైంది. ఈ మేరకు పీసీబీ అధికారికంగా ఓ ప్రకటన కూడా విడుదల చేసింది %పహల్గాం దాడి నేపథ్యంలో నిన్న దుబాయ్ వేదికగా భారత్‌-పాక్ మ్యాచ్ జరిగింది. అయితే, టాస్ మొదలు మ్యాచ్ ముగింపు వరకూ టీమిండియా ప్లేయర్లు పాక్ ఆటగాళ్లను మాటవరుసకైనా పలకరించలేదు. కరచాలనం కూడా చేయలేదు. టాస్ సందర్భంలో సూర్యకుమార్, పాక్ కెప్టెన్ కరచాలనం చేసుకోలేదు. మ్యాచ్ ముగిసిన తరువాత కూడా భారత జట్టు ఆటగాళ్లు సైలెంట్‌గా మైదానాన్ని వీడారు %జాతీయ మీడియా కథనాల ప్రకారం, టాస్ సమయంలో షేక్ హ్యాండ్‌కు సంబంధించి టీమిండియా ముందే తమ నిర్ణయాన్ని మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ ద్వారా పాక్ జట్టుకు చేరవేసిందట. భారత ఆటగాళ్లతో కరచాలనానికి ప్రయత్నించొద్దని, భారత కెప్టెన్ సూర్యకుమార్‌ను సమీపించేందుకు ట్రై చేయొద్దని పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘాకు మ్యాచ్ రిఫరీ ముందే సూచనలు చేశారు. ఇక డ్రెస్సింగ్ రూమ్‌లో భారత్ ఆటగాళ్లతో స్నేహ పూర్వక సంభాషణ కోసం పాక్ ప్రయత్నించినా తలుపులు తెరుచుకోలేదు ఈ విషయాన్ని పీసీబీ ధ్రువీకరించింది. పాక్ కెప్టెన్‌కు రిఫరీ స్పష్టమైన సూచనలు చేశారని పేర్కొంది. అయితే, ఈ చర్య క్రీడాస్ఫూర్తికి విరుద్ధమని, ఈ విషయంలో తాము అధికారికంగా ఫిర్యాదు చేసేందుకు నిర్ణయించినట్టు ఓ ప్రకటనలో తెలిపింది. భారత్ చర్యలకు ప్రతిగా పాక్ కెప్టెన్ సల్మాన్.. పోస్ట్ మ్యాచ్ ప్రెజెంటేషన్ కార్యక్రమానికి హాజరు కాలేదని కూడా పీసీబీ తెలిపింది. భారత్ తీరుకు నిరసనగానే పాక్ కెప్టెన్ ఈ నిర్ణయం తీసుకున్నారని వెల్లడించింది.ఇక ఈ అంశంపై టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ కూడా ఇప్పటికే స్పందించారు. తన వైఖరిని స్పష్టం చేశారు. పాక్‌కు తగిన విధంగా జవాబిచ్చామని అన్నారు. ఈ విజయం పహల్గాం బాధితులకు అంకితమిస్తున్నామని పేర్కొన్నారు.

## అందుకే పాక్ ఆటగాళ్లతో కరచాలనం చేయలేదు: సూర్యకుమార్



%ఇంటర్నెట్ డెస్క్: నిన్న పాక్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత ఆటగాళు ప్రత్యర్థి టీం సభ్యులను అస్సలు పట్టించుకోలేదు. పలకరింపులు, నవ్వులు, కరచాలనాలు వంటివేమీ లేకుండా ఆట ముగించారు. తమ పని తాము చేసుకుని మైదానాన్ని వీడారు. ఈ విషయంపై టీమిండియా కప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తాజాగా వివరణ ఇచ్చారు %పాక్ క్రీడాకారులకు టీమిండియా సభ్యులు షేక్ హ్యాండ్ ఇవ్వకపోవడంపై ఓ విలేకరి సూర్యకుమార్ యాదవ్‌ను ప్రశ్నించారు. ఇది క్రీడా స్ఫూర్తికి విరుద్ధం కాదా అని ప్రశ్నించారు. దీనికి సూర్యకుమారు సూటిగా జవాబిచ్చారు. కొన్ని అంశాలు క్రీడాస్ఫూర్తికంటే ముఖ్యమైనవని కుండబద్దలు కొట్టారు. 'జీవితంలో కొన్ని అంశాలు క్రీడాస్ఫూర్తికంటే ముఖ్యమైనవి. పహల్గాం దాడి బాధితులకు మేము అండగా ఉంటాము. కాబట్టి, ఈ విజయాన్ని మేము ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న సాయుధ దళాలకు అంకితం ఇస్తున్నాము' అని అన్నారు %పాక్ క్రీడాకారులకు షేక్ హ్యాండ్ ఇవ్వొద్దనేది ప్లాన్ ప్రకారం తీసుకున్న ముందస్తు నిర్ణయమని సూర్యకుమార్ పరోక్షంగా హింట్ ఇచ్చారు. 'ఈ మ్యాచ్ విషయంలో భారత ప్రభుత్వం, బీసీసీఐ మధ్య ఏకాభిప్రాయం ఉంది. ఇక మిగతా విషయాలను వస్తే .. మేమిక్కడకు వచ్చాక నిర్ణయం తీసుకున్నాము. ఇక్కడకు మేడు ఆడటానికి వచ్చాము. ఈ దిశగా సరైన బదులిచ్చామనే అనుకుంటున్నాము' అని సూర్యకుమార్ అన్నాడు ఇక అవార్డుల ప్రదానం తరువాత జరిగిన కార్యక్రమంలో పాక్ కెప్టెన్ సల్మాన్ ఆఘా కూడా పాల్గొనలేదు. ఈ విషయమై పాక్ హెడ్ కోచ్ మైక్ హెస్సన్ స్పందించారు. టీమిండియా సభ్యులు తమతో కరచాలనం చేయకపోవడం పాక్ జట్టు సభ్యులను నిరాశపరిచిందని అన్నారు. ఈ క్రమంలోనే సల్మాన్ కూడా మ్యాచ్ తరువాత జరిగిన వేడుకకు వెళ్లలేదని చెప్పారు.పహల్గాం దాడి తరువాత పాక్‌తో మ్యాచ్‌కు అంగీకరించినందుకు బీసీసీఐపై విమర్శలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. అయితే, పాక్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లు ఉండవని బీసీసీఐ స్పష్టం చేసింది. పాక్‌తో పాటు ఇతర దేశాల జట్లు కూడా ఆడే టోర్నీల్లో భారత్ పాలుపంచుకుంటుందని వివరణ ఇచ్చింది.

## పాక్ క్రీడాకారులతో మాట కలపని భారత ప్లేయర్లు.. సైలెంట్ బాయ్‌కాట్



ఇంటర్నెట్ డెస్క్: ఆసియా కప్‌లో భాగంగా నిన్న దుబాయ్‌లో జరిగిన మ్యాచ్‌లో భారత్ పాక్‌ను కుమ్మేసింది. టాస్ ఓడిన భారత్ ఛేదనలో నిర్దేశిత 128 పరుగుల లక్ష్యాన్ని15.5 ఓవర్లలో చేరుకుని విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేయాలన్న భారతీయుల మనోభావాలకు అద్దంపడుతూ టీమిండియా పాక్ క్రీడాకారులను సైలెంట్‌గా బాయ్‌కాట్ చేసింది. ఎటువంటి కరచాలనాలు, పలకరింపులు లేకుండా టీమిండియా క్రీడాకారులు మైదానంలో తమ పని ముగించుకుని వెనుదిరిగారు జాతీయ మీడియా కథనాల ప్రకారం, టాస్ సమయంలో భారత కప్టెన్ సూర్యకుమార్, పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా కనీసం కన్నెత్తి చూడలేదు. కరచాలనం చేయలేదు. టాస్ అయిపోయాక తన దారిన తాను వెళ్లిపోయాడు. ఆ తరువాత మ్యాచ్ చివర్లో సిక్స్ కొట్టి విజయం అందుకున్న తరువాత కూడా భారత క్రీడాకారులు పాక్ టీమ్ విషయంలో ఎలాంటి మర్యాదలు పాటించలేదు. కరచాలనాలు, నవ్వులు వంటివేవీ లేకుండా తమదారిన తాము మైదానం నుంచి వెళ్లిపోయారు. స్టేడియంలో ఇతర టీమిండియా క్రీడాకారులు, స్టాఫ్‌తో తమ సంతోషాన్ని పంచుకున్నారు. పాక్ టీం వైపు కన్నెత్తి కూడా చూడలేదు. దీంతో, టీమిండియా పాక్‌ను సైలెంట్‌గా బాయ్‌కాట్ చేసిందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి %ఈ మ్యాచ్‌లో టీమిండియా పాక్‌ను చిత్తు చేసిన విషయం తెలిసిందే. తొలుత టాస్ గెలిచిన పాక్ బ్యాటింగ్‌ను ఎంచుకుంది. అయితే భారత బౌలర్లు అద్భుతంగా రాణించడంతో పాక్ 20 ఓవర్లలో కేవలం 127 పరుగులే చేయగలిగింది. భారత్ బౌలర్లలో కుల్‌దీప్ యాదవ్ మూడు వికెట్లు తీశాడు. ఇక జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్ చెరో రెండు వికెట్లు తీయగా వరుణ్ చక్రవర్తి, హార్దిక్ పటేల్ ఒక్కో వికెట్ చొప్పున తీశారు. ఇక భారత్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్‌గా వచ్చిన అభిషేక్ శర్మ 13 బంతుల్లో 31 పరుగులు చేసి దూకుడు కనబరిచాడు. ఆ తరువాత సూర్యకుమార్ అదే దూకుడు కొనసాగిస్తూ 37 బంతుల్లో 47 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. చివరి బంతిలో సిక్స్ బాది టీమిండియాకు మర్చిపోలేని విజయాన్ని అందించాడు.

## మేఘనకు కాంస్యం



నింగ్బో (చైనా): భారత షూటర్ మేఘన సజ్జనార్ తన కెరీర్‌లో తొలిసారిగా వరల్డ్‌కప్ పతకం సాధించింది. ఆదివారం జరిగిన మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో ఆమె కాంస్యం అందుకుంది. శనివారం 10 మీ. ఎయిర్ పిస్టల్‌లో ఇషా సింగ్ స్వర్ణం సాధించిన విషయం తెలిసిందే. దీంతో ఈ రెండు పతకాలతో ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్‌కప్ రైఫిల్/పిస్టల్ ఈవెంట్‌లో భారత్ ఐదో స్థానంలో నిలిచింది. గత ఎనిమిదేళ్లలో తొలిసారి వరల్డ్‌కప్ ఫైనల్‌కు చేరిన మేఘన 230 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. అలాగే చైనాకు చెందిన 16 ఏళ్ల షూటర్ పెంగ్ జిన్ 255.3తో వరల్డ్ రికార్డుతో పసిడి పతకం దక్కించుకుంది. ఇక పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్‌లో ఫైనల్‌కు చేరిన కిరణ్ అంకుశ్ జాదవ్ ఎనిమిదో స్థానంలో నిలిచాడు. ఇదే ఈవెంట్‌లో స్వప్నిల్ కుషాలే ఫైనల్ చేరలేకపోయాడు.

## రన్నర్‌పతో సరి హాంకాంగ్ ఓపెన్



హాంకాంగ్: హాంకాంగ్ ఓపెన్ సూపర్ 500 టోర్నీలో భారత షట్లర్లు ఆఖరి మెట్టుపై బోల్తా పడ్డారు. ఆదివారం జరిగిన సింగిల్స్ ఫైనల్లో లక్ష్య సేన్, డబుల్స్‌లో సాత్విక్-చిరాగ్ శెట్టి ద్వయం పరాజయం పాలై రన్నర్‌పగా నిలిచారు. రెండేళ్లలో తొలిసారి ఓ మేజర్ టోర్నీ ఫైనల్‌కు చేరిన లక్ష్య వరల్డ్ నెంబర్ 4 లి షి ఫెంగ్‌పై 15-21, 12-21 తేడాతో ఓడాడు. తొలి గేమ్‌లో 4-0తో ఆధిపత్యం చూపినా.. ఆ తర్వాత ఫెంగ్ జోరు ముందు నిలువలేకపోయాడు. రెండో గేమ్‌లోనూ 4-1తో చక్కటి అవకాశం వచ్చినా మరోసారి పట్టు కోల్పోయాడు. ర్యాలీ, క్రాస్ కోర్ట్ స్మాష్‌లతో విరుచుకుపడిన ఫెంగ్ సులువుగానే మ్యాచ్‌ను పూర్తి చేశాడు. మరోవైపు 16 నెలల తర్వాత ఓ టోర్నీ ఫైనల్ ఆడిన సాత్విక్-చిరాగ్ సైతం చక్కటి అవకాశాన్ని చేజార్చుకున్నారు. ఒలింపిక్ రజతం సాధించిన లియాంగ్ వీ కెంగ్-వాంగ్ చాంగ్ (చైనా) ద్వయంతో 61 నిమిషాల పాటు జరిగిన పోరులో 21-19, 14-21, 17-21 తేడాతో భారత్ జోడీ ఓటమి పాలైంది. ఉత్కంఠగా సాగిన తొలి గేమ్‌లో ఆధిపత్యం చూపిన సాత్విక్-చిరాగ్ టైటిల్‌కు చేరువగా వచ్చారు. కానీ కీలక రెండో గేమ్‌లో అదే జోరును చూపడంలో విఫలం కాగా.. నిర్ణాయక చివరి గేమ్‌లోనైతే 2-11తో వెనుకబడ్డారు. ఆ తర్వాత కాస్త పుంజుకున్నా చైనీస్ జోడీ పవర్‌ఫుల్ స్మాష్, సూపర్ నెట్ గేమ్‌తో చాంపియన్‌గా నిలిచింది.

## అయ్యో అమ్మాయిలు




హాంగ్జౌ (చైనా): ఆసియా కప్ రూపంలో ప్రపంచ కప్‌నకు నేరుగా అర్హత సాధించే అద్భుత అవకాశాన్ని భారత హాకీ అమ్మాయిలు చేజార్చుకున్నారు. ఆసియా కప్‌లో ఆరంభం నుంచి అద్భుత ప్రదర్శన కనబరచి టైటిల్‌పై ఆశలు కల్పించిన మనోళ్లు.. తుది మెట్టుపై బోల్తా పడ్డారు. ఆదివారం ఇక్కడ జరిగిన ఫైనల్లో భారత్ 1-4తో ఆతిథ్య చైనా చేతిలో పరాజయంపాలై రన్నర్‌పతో సరిపెట్టుకుంది. భారత క్రీడాకారిణి నవ్‌నీత్ కౌర్ మ్యాచ్ మొదలైన నిమిషానికే పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలచింది. చైనా తరఫున జిగ్జియా వూ (21వ నిమిషంలో), హెూంగ్ లి (41వ), మీరోంగ్ జూ (51వ), జియాకి జోంగ్ (53వ) తలో గోల్ సాధించి జట్టును చాంపియన్‌గా నిలిపారు. టైటిల్ నెగ్గడంతో చైనా.. వచ్చే ఏడాది బెల్జియం, నెదర్లాండ్స్ వేదికలుగా జరిగే ప్రపంచ కప్‌లో నేరుగా పోటీపడనుంది. చైనాకు ఇది మూడో ఆసియా కప్ టైటిల్. గతంలో 1989, 2009లో చైనా చాంపియన్‌గా నిలిచింది.

## మన బంగారాలు మీనాక్షి జైస్మిన్



లివర్‌పూల్ (ఇంగ్లండ్): జైస్మిన్ లంబోరియా, మీనాక్షి హూడా ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్సలో స్వర్ణ పతకాలు కొల్లగొట్టారు. తద్వారా భారత బాక్సింగ్ చరిత్రలో తమ స్థానాలను సుస్థిరం చేసుకున్నారు. జైస్మిన్, మీనాక్షి అద్భుత ప్రతిభతో విదేశీ గడ్డపై పోటీల మహిళా విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన (2-1-1=4 పతకాలు) చేసిన ఘనతను భారత్ అందుకుంది. ఆదివారం జరిగిన మహిళల 57 కి. విభాగం ఫైనల్లో జైస్మిన్ 4-1 స్కోరుతో పారిస్ ఒలింపిక్స్ రజత పతక విజేత జూలియా సెజెర్‌మెటా (పోలెండ్)ను చిత్తు చేసి ప్రపంచ విజేతగా ఆవిర్భవించింది. 48 కి. కేటగిరీ తుదిపోరులో మీనాక్షి హూడా 4-1 స్కోరుతోనే పారిస్ విశ్వక్రీడల్లో కాంస్యం సాధించిన నజిమ్ కిజబై (కజకిస్థాన్)ను ఓడించి వరల్డ్ టైటిల్ దక్కించుకుంది. ఇక హెూరాహెూరీగా సాగిన మహిళల 80ంకి. స్వర్ణ పతక పోరులో నూపుర్ షెరాన్ 2-3తో కజమరస్కా అగాట (పోలెండ్) చేతిలో ఓడి రజతం కైవసం చేసుకుంది. మహిళల 80 కిలోల విభాగం సెమీఫైనల్లో పూజారాణి 4-1తో సెర్మెటా జూలియా (పోలెండ్) చేతిలో పరాజయం చవిచూడడంతో కాంస్య పతకానికే పరిమితమైంది. మొత్తంగా..ఈసారి వరల్డ్ చాంపియన్‌షిప్సలో భారత మహిళలు రెండు స్వర్ణ, ఒక రజత, ఒక కాంస్యంతో అత్యుత్తమ ప్రదర్శన చేయడం విశేషం. పసిడి పతకాలు సాధించడం ద్వారా..ప్రతిష్ఠాత్మక వరల్డ్ చాంపియన్‌షిప్సలో ఆరు స్వర్ణాలు చేజిక్కించుకున్న మేరీకోమ్, రెండుసార్లు విజేత నిఖత్ జరీన్, సరితాదేవి, జెనీ ఆర్ఎల్, కేసీ లేఖ, నితూ ఘన్వాస్, లవ్లీనా బోర్గొహైన్, స్వీటీ బూరా సరసన మీనాక్షి, జైస్మిన్ చేరారు.

# బిజినెస్



# నేటి నుంచి యూపీఐ కొత్త రూల్స్..ఏకంగా రూ.10 లక్షల వరకు

%డిజిటల్ లావాదేవీలు తరచూ వినియోగించే వారికి శుభవార్త వచ్చేసింది. ఫోన్‌పే, పేటీఎం, గూగుల్ పే వంటి యాప్‌ల ద్వారా యూపీఐ చెల్లింపులు చేసే వారికి ఓ కీలక మార్పు ఈరోజు నుంచి అమల్లోకి వచ్చింది. సెప్టెంబర్ 15, 2025 నుంచి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (%చీూజ×%) యూపీఐ లావాదేవీల పరిమితుల్లో కీలక మార్పులు చేసింది. ఈ నిర్ణయంతో డిజిటల్ చెల్లింపులు మరింత సౌకర్యవంతంగా, వేగవంతంగా మారనున్నాయి. చిన్న వ్యాపారుల నుంచి సాధారణ వినియోగదారుల వరకు అందరికీ ఉపయోగపడేలా కొత్త మార్గదర్శకాలు అమల్లోకి వచ్చాయి.ఇంతకు ముందు ఇన్సూరెన్స్ ప్రీమియమ్




లేదా లోన్ ఈఎంఐలు చెల్లించాలంటే, లిమిట్ తక్కువ ఉండటం వల్ల రెండు, మూడు సార్లు ట్రాన్సాక్షన్ చేయాల్సి వచ్చేది. కానీ, ఇప్పుడు అలాంటి ఇబ్బంది లేదు. కొత్త రూల్స్ ప్రకారం, ఒక్కో ట్రాన్సాక్షన్‌లో రూ.5 లక్షల వరకు చెల్లించొచ్చు. ఒక రోజులో గరిష్టంగా రూ.10 లక్షల వరకు పేమెంట్ చేయొచ్చు. అంటే, మీ ఇన్సూరెన్స్ ప్రీమియమ్ లేదా హోమ్ లోన్ ఈఎంఐ ఒకే సారి క్లియర్ చేసుకోవచ్చు.క్రెడిట్ కార్డ్ బిల్స్ చెల్లించడం కోసం ఇప్పుడు టెన్షన్ పడాల్సిన పని లేదు. కొత్త రూల్స్ ప్రకారం, ఒక ట్రాన్సాక్షన్‌లో రూ.5 లక్షల వరకు, రోజుకి గరిష్టంగా రూ.6 లక్షల వరకు క్రెడిట్ కార్డ్ బిల్ క్లియర్ చేయొచ్చు. అలాగే, ట్రావెల్ బుకింగ్స్, హోటల్ ఖర్చులు, ఫ్లైట్ టికెట్స్ లాంటివి కూడా ఒకే ట్రాన్సాక్షన్‌లో రూ.5 లక్షల వరకు, రోజుకి రూ.10 లక్షల వరకు చెల్లించొచ్చు. ట్రావెల్ ప్లాన్ చేస్తున్నప్పుడు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.మీరు జ్యువెలరీ కొనాలనుకుంటే, ఇప్పుడు ఒక ట్రాన్సాక్షన్‌లో రూ.5 లక్షల వరకు, రోజుకి గరిష్టంగా రూ.6 లక్షల వరకు చెల్లించొచ్చు. బిజినెస్ లేదా మర్చంట్ పేమెంట్స్‌కి కూడా రూ.5 లక్షల వరకు ఒకే ట్రాన్సాక్షన్‌లో చేసుకోవచ్చు. ఈ కేటగిరీలో రోజువారీ లిమిట్ లేదు. అంటే, షాప్‌కీపర్స్, బిజినెస్ ఓనర్స్‌కి ఇది చాలా పెద్ద రిలీఫ్ అని చెప్పవచ్చు. పెద్ద లావాదేవీలు సులభంగా, ఫాస్ట్‌గా పూర్తి చేసుకునేందుకు అవకాశం లభిస్తుంది.కానీ ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి డబ్బు పంపే లిమిట్‌లో ఎలాంటి మార్పూ లేదు. అంటే, రోజుకి గరిష్టంగా రూ.1 లక్ష వరకు మాత్రమే ట్రాన్స్‌ఫర్ చేయొచ్చు.

## ఐటీఆర్ గడువు పొడిగించలేదు..

## అపోహలకు ఆదాయపు పన్ను శాఖ చెక్




ఆదాయపు పన్ను రిటర్న్ (%×ు=%) ఫైల్ చేయాలనుకునే వారు ఇక ఆలస్యం చేయకండి. ఇప్పటికే గడువు తేదీగా సెప్టెంబర్ 15, 2025ను ఆదాయపు పన్ను శాఖ ఖరారు చేసింది . పలువురు పన్ను చెల్లింపుదారులు గడువు పొడిగింపుపై ఆశలు పెట్టుకున్నారు. ఈ క్రమంలోనే సోషల్ మీడియా, మెసేజింగ్ యాప్‌లలో ఐటీఆర్ గడువు సెప్టెంబర్ 30, 2025 వరకు పొడిగించారని ఒక తప్పుడు విషయం వైరల్ అవుతోంది.ఆదాయపు పన్ను శాఖ ఈ పుకార్లను ఖండించి, పన్ను చెల్లింపు దారులు కేవలం అధికారిక ఖాతా ఏ నుంచి వచ్చే సమాచారాన్ని మాత్రమే నమ్మాలని సూచించింది. ఇప్పటివరకు పొడిగింపు గురించి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపింది. చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా, వెంటనే మీ రిటర్న్‌ను ఫైల్ చేయాలని తెలిపింది. ఆలస్యం చేస్తే జరిమానాలు తప్పవు. మీ బాధ్యతగా మీ ఐటీఆర్‌ను సమయానికి సమర్పించి, పన్ను చెల్లింపుదారుగా నిలవాలని స్పష్టం చేసింది.ఆదాయపు పన్ను శాఖ సహాయం కోసం 24%ఇ%7 హెల్ప్‌డెస్క్ సపోర్ట్‌ను అందిస్తోంది. ఫోన్ కాల్స్, లైవ్ చాట్‌లు, వెబెక్స్ సెషన్‌లు, ట్విట్టర్/%ఞ% ద్వారా సహాయం పొందవచ్చు. సెప్టెంబర్ 13, 2025 నాటికి 6 కోట్లకు పైగా ఐటీఆర్‌లు ఫైల్ అయ్యాయి.సెప్టెంబర్ 15 తర్వాత ఐటీఆర్ ఫైల్ చేస్తే, సెక్షన్ 234%ఖీ% ప్రకారం రూ.5 లక్షలకు మించిన ఆదాయం ఉన్నవారికి రూ.5,000, అంతకంటే తక్కువ ఆదాయం ఉన్నవారికి రూ.1,000 జరిమానా విధించబడుతుంది. డిసెంబర్ 31, 2025 వరకు ఆలస్య రిటర్న్‌లు లేదా సవరించిన రిటర్న్‌లు ఫైల్ చేయవచ్చు. అదనంగా సెక్షన్ 234%ూ% ప్రకారం చెల్లించని పన్నుపై గడువు తేదీ నుంచి చెల్లింపు వరకు నెలకు 1% వడ్డీ వసూలు చేయబడుతుంది.

## గుడ్ న్యూస్.. స్వల్పంగా తగ్గిన బంగారం, వెండి ధరలు..




బంగారం, వెండి ప్రియులకు గుడ్ న్యూస్ వచ్చింది. ఎందుకంటే వీటి ధరలు నిన్నటితో పోల్చుకుంటే స్వల్పంగా తగ్గుముఖంపట్టాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, సెప్టెంబర్ 15, 2025 ఉదయం 6 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,11,160కి చేరింది . 22 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,01,890కి చేరుకుంది. ఇది నిన్నటి ధరలతో పోల్చితే స్వల్పంగా రూ.10 మాత్రమే తగ్గింది. ఇదే సమయంలో ఢిల్లీలో కేజీ వెండి ధర రూ.100 తగ్గి, రూ.132,900కి చేరింది.గ్లోబల్ మార్కెట్‌లో మార్పులతో భారతదేశంలో బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. నగరాల వారీగా ధరలు చూస్తే, స్వల్ప వ్యత్యాసాలు కనిపిస్తున్నాయి. మేకింగ్ ఛార్జీలు, స్థానిక పన్నుల ఆధారంగా ధరలు మారుతాయి.ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ గోల్డ్ ధర రూ.1,11,290, 22 క్యారెట్ రూ.1,02,040. కేజీ వెండి ధర రూ.1,32,900 హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ పసిడి ధర రూ.1,11,160, 22 క్యారెట్ రూ.1,01,890. కిలో వెండి రేటు రూ.1,42,900 ముంబైలో 10 గ్రాముల 24 క్యారెట్ పసిడి ధర రూ.1,11,160, 22 క్యారెట్ రూ.1,01,890. కిలో వెండి రేటు రూ.1,32,900 చెన్నైలో 10 గ్రాముల 24 క్యారెట్ గోల్డ్ రేటు రూ.1,11,170, 22 క్యారెట్ రూ.1,02,190. కిలో వెండి రేటు రూ.1,42,900 బెంగళూరులో 10 గ్రాముల 24 క్యారెట్ పసిడి ధర రూ.1,11,160, 22 క్యారెట్ రూ.1,01,890. కిలో వెండి రేటు రూ.1,32,900 కోల్‌కతాలో 10 గ్రాముల 24 క్యారెట్ పసిడి ధర రూ.1,11,160, 22 క్యారెట్ రూ.1,01,890. కిలో వెండి రేటు రూ.1,32,900

## కార్ లోన్ ఇప్పుడే వద్దు




న్యూఢిల్లీ: జీఎస్‌టీ మండలి నిర్ణయాల ప్రభావం కార్ లోన్లపై పడింది. షోరూమ్‌లకు వచ్చి చూసిపోవడమే తప్ప, కొనుగోలుదారులెవరూ కార్లు కొనడం లేదు. ఫలితంగా బ్యాంకులు ఇచ్చే కార్‌లోన్లకు గిరాకీ తగ్గింది. మంజూరైన కార్‌లోన్లను తీసుకునేందుకు కూడా ఖాతాదారులు ముందు కు రావడం లేదు. బ్యాంకులకు ఫోన్ చేసి, మా కార్ లోన్ అప్రూవల్ కాన్సిల్ చేయండి, తర్వాత చూద్దాం అని చెబుతున్నట్లు బ్యాంక్ అధికారులు చెబుతున్నారు. లోన్ కాన్సిలేషన్ ఛార్జీలు నామమాత్రంగా ఉండడం సైతం ఇందుకు కలిసొస్తోంది. మాన్సూన్ ఆఫర్ కింద ప్రాసెసింగ్ ఛార్జీలు రద్దు చేసినా, ఈ నెల 4 నుంచి కార్ లోన్లు తీసుకునేందుకు ఎవరూ ముందుకు రావడంలేదని బ్యాంకర్లు చెబుతున్నారు. కార్ డీలర్లు ఇన్‌వాయిస జారీ చేస్తే పాత జీఎస్‌టీ రేట్ల ప్రకారం 28 శాతం జీఎస్‌టీ పడుతుంది. ఇన్‌వాయిస లేకపోతే మాత్రం తగ్గించిన కొత్త జీఎస్‌టీ 18 శాతం పడుతుంది. దీనికి తోడు ఈ నెల 7 నుంచి 21 వరకు పితృ తర్పణాలు విడిచే కాలం. దీన్ని చాలా మంది అశుభ కాలంగా పరిగణిస్తారు. కార్‌లోన్లకు గిరాకీ తగ్గడానికి ఇది కూడా ఒక కారణమని అధికారులు చెబుతున్నారు.ఈ నెల 22 నుంచి కార్లు, ఎస్‌యూవీపై ప్రస్తుతం 28 శాతంగా ఉన్న జీఎస్‌టీ 18 శాతానికి తగ్గనుంది. పెట్రోల్ కార్లయితే 1200 సీసీ, డీజిల్ కార్లయితే 1,500 సీసీ ఇంజిన్ సామర్థ్యం వరకు 18 శాతం జీఎస్‌టీ వర్తిస్తుంది. అంతకు మించితే మాత్రం 18 శాతం జీఎస్‌టీతో పాటు ఒకటి నుంచి 22 శాతం వరకు ప్రత్యేక సెస్ వర్తిస్తుంది. దీంతో ఎంట్రీ లెవల్ కార్లు కొనాలనుకున్న వారు కూడా పునరాలోచనలో పడ్డారు. జీఎస్‌టీ భారం తగ్గడంతో ధర కొద్దిగా ఎక్కువైనా ఎంట్రీ స్థాయిని మించి కొద్దిగా హైఎండ్ వెహికల్స్ కొనేందుకు ఆసక్తి చూపిస్తూ కొనుగోలు నిర్ణయాల్ని వాయిదా వేస్తున్నారు.

## ఐపీఓ మార్కెట్‌లో జోష్




న్యూఢిల్లీ: ఐపీఓ మార్కెట్లో జోష్ కొనసాగుతోంది. ఈ నెలాఖరులోగా లేదా వచ్చే నెల తొలి వారంలోగా మరో 12 కంపెనీలు ప్రైమరీ మార్కెట్‌లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నాయి. ఈ కంపెనీలన్నీ దాదాపు రూ.10,000 కోట్లు సమీకరించేందుకు మార్కెట్‌కు రాబోతున్నాయి . ఇందులో ఆనంద్ రాఠి షేర్ అండ్ స్టాక్ బ్రోకర్స్ ఇష్యూ కూడా ఉంది. ఈ కంపెనీల ఈ నెల 15 నుంచి తమ షేరు ధర శ్రేణిని ప్రకటించే అవకాశం ఉందని భావిస్తున్నారు. సెబీ ఇప్పటికే ఈ ఐపీఓలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మూలధన అవసరాలు, అప్పుల చెల్లింపు, ఇతర అవసరాల కోసం ఈ కంపెనీలు ఐపీఓ మార్కెట్‌కు వస్తున్నాయి.ఇప్పటి వరకు రూ.75,000 కోట్లు : ఈ సంవత్సరం ఇప్పటి వరకు 55 కంపెనీలు ఐపీఓల ద్వారా మార్కెట్ నుంచి దాదాపు రూ.75,000 కోట్లు సమీకరించాయి. గత ఏడాది మొత్తం మీద 91 కంపెనీలు ఐపీఓల ద్వారా రూ.1.6 లక్షల కోట్లు సమీకరించాయి. ప్రైమరీ మార్కెట్‌లో ఈ జోష్ ఇలానే కొనసాగితే ఈ సంవత్సరం ఐపీఓల ద్వారా కంపెనీలు సమీకరించే మొత్తం రూ.2 లక్షల కోట్లకు చేరుతుందని మార్కెట్ వర్గాల అంచనా.

## స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ షురూ.. ఫ్లాట్‌గా సూచీలు

ఇంటర్నెట్ డెస్క్: స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ సోమవారం ఫ్లాట్‌గా ప్రారంభమైంది. సెన్సెక్స్ స్వల్ప నష్టంతో 81,899 వద్ద, నిఫ్టీ 12 పాయింట్స్ కోల్పోయి 25,101 పాయింట్ల వద్ద కదలాడుతోంది %అయితే, ఈసారి ప్రామాణిక సూచీలు లాభాల్లో కొనసాగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. నిఫ్టీ సూచీలో హీరో మోటార్ కార్ప్, బజాజ్ ఫైనాన్స్, మారుతీ సుజుకీ తదితర షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఏషియన్ పెయింట్స్, శ్రీరామ్ ఫైనాన్స్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఈసారి ఆటోమొబైల్, వైట్ గూడ్స్, హెల్త్ కేర్, సిమెంట్, హోటల్స్ రంగాల షేర్లు లాభపడే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.మరోవైపు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ సమావేశం నేపథ్యంలో ఆసియా మార్కెట్‌ల సూచీలు ఫ్లాట్‌గా కొనసాగుతున్నాయి.




TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006